



TGTEL/2026/A1889

# హైదరాబాద్ మిర్రర్

ప్రతి ఉదయం.. జన హృదయం

ఎడిటర్ & పబ్లిషర్ : మాకం గంగాధర్ సంపుటి : 01 సంచిక :70 బుధవారం 10 జూన్ 2026 వేల : 5/-

Circulation : Hyderabad, Rangareddy, Nalgonda, Yadadri Bhuvanagiri, Suryapet, Mahabubnagar, Khammam, Nizamabad, Sangareddy, Adilabad




## దేశ ద్రోహులకు స్థానం లేదు

భారత్ ధర్మసత్రం కాదు

- లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్



**లక్నో,జూన్9((హైదరాబాద్ మిర్రర్)):**

దేశ సంస్కృతి, సంప్రదాయాల పట్ల విశ్వాసం లేని వారికి భారతదేశం ఎంతమాత్రం ధర్మశాల కాదని ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

## అఫిడవిట్‌లో వివరాలు దాచారన్న కారణంతో తిరస్కరణ

కాంగ్రెస్‌కు ఊహించని షాక్



- మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ
- బిజెపి అడుగడుగునా ఓట్ చోరీకి పాల్పడుతోందన్న కాంగ్రెస్
- ఈ విషయంపై న్యాయపోరాటం చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి

**భోపాల్,జూన్9((హైదరాబాద్ మిర్రర్)):**

కాంగ్రెస్ పార్టీకి అనుకోని ఘటన ఎదురయ్యింది. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మధ్యప్రదేశ్ నుంచి ఆమె రాజ్యసభ ఎన్నికల కోసం నామినేషన్ వేయగా.. అది తిరస్కరణకు గురైంది. నామినేషన్ పత్రాలతో సమర్పించిన అఫిడవిట్‌లో ఒక పెండింగ్ కేసుకు సంబంధించిన వివరాలను పూర్తిగా వెల్లడించలేదనే కారణంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. నామినేషన్ల పరిశీలన సమయంలో బీజేపీ నాయకులు రిటర్నింగ్ అధికారికి అభ్యంతరం తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఒక కోర్టు కేసు వివరాలను మీనాక్షి నటరాజన్ తన అఫిడవిట్‌లో పేర్కొనలేదని బీజేపీ ఆరోపించింది. ఈ అభ్యంతరాన్ని పరిశీలించిన అనంతరం నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. మీనాక్షి నటరాజన్ గతంలో లోక్‌సభ సభ్యురాలిగా పనిచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్‌లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మధ్యప్రదేశ్‌లో రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో ఇప్పటికే ఉద్రిక్తతలు నెలకొన్నాయి.

## ప్రాజెక్టులకు అడ్డుపడ్డానని నిరూపిస్తావా

- నిరూపిస్తే వెంటనే రాజీనామా చేస్తా
- సిఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి సవాల్

**న్యూఢిల్లీ,జూన్9((హైదరాబాద్ మిర్రర్)):**



తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టులను తాను అడ్డుకుంటున్నానని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం సాధించినా తెలంగాణ ప్రజల బతుకులు మాత్రం మారలేదంటూ కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు తెచ్చి సోకులు చేస్తున్నారంటూ గత బీఆర్ఎస్, ప్రస్తుత రేవంత్ సర్కార్ తీరును ఆయన ఎండగట్టారు. హైదరాబాద్‌లో భూములు మిగిలే పరిస్థితి లేదన్నారు.

## ధాన్యం కొనుగోళ్లపై కేంద్రం తిరకాసు

ధాన్యం సేకరణలో ప్రతిపక్షాల విమర్శలు అర్థరహితం



- మరోమారు కేంద్రానికి లేఖ రాస్తా
- 8 లక్షల మెట్రిక్ టన్నుల మొక్క జొన్న కొనుగోలు
- హమాలీల కొరత కూడా సేకరణలో అడ్డంకి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బాధ్యతారహిత విమర్శలు
- మేడిగడ్డలో నీళ్లు నింపితే కొట్టకుపోతాయన్న ఎన్‌డీఎస్‌ఏ
- మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,జూన్9((హైదరాబాద్ మిర్రర్)):**

తెలంగాణ రాష్ట్రంలోని వడ్లకు ఇతర రాష్ట్రాల్లో డిమాండ్ లేదని పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అందుకే ఈ వడ్లను కేంద్రం కొనుగోలు చేయడానికి సుముఖంగా లేదన్నారు. మంగళవారం హైదరాబాద్ సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో పండించిన 75 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయాలని మరోసారి కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి లేఖ రాస్తానని ఆయన స్పష్టం చేశారు.

## కాంగోను వణికిస్తున్న ఎబోలా

ఇప్పటికే 101 మంది మృత్యువాత

**న్యూఢిల్లీ,జూన్9((హైదరాబాద్ మిర్రర్)):**

మధ్య ఆఫ్రికా దేశం కాంగోలో ఎబోలా వైరస్ విజృంభిస్తోంది. ఈ వైరస్ కారణంగా ఇక్కడ ఇప్పటివరకు 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం ఆందోళనను రేకెత్తిస్తోంది. ఈ మేరకు కాంగో ఆరోగ్య అధికారులు ఓ ప్రకటనను విడుదల చేశారు. ఆ ప్రకటన ప్రకారం.. కాంగోలో ఇప్పటివరకు 550కి పైగా ఎబోలా కేసులు నిర్ధరణ అయ్యాయి. వారిలో 101 మంది ప్రాణాలు కోల్పోగా.. 19 మంది కోలుకున్నారు. మరో 309 మంది ఎబోలా అనుమానితులు ఐసోలేషన్‌లో ఉన్నారు. ఆదివారం ఒక్కరోజే ఇటురి, నార్త్ కిపులలో 35 కొత్త కేసులు నమోదవగా, మరో 10 మంది మృత్యువాత పడ్డారు. ప్రస్తుతం వైరస్ తీవ్రత పెరుగుతోందని, కొన్నిరోజుల తర్వాత తీవ్రత తగ్గే అవకాశం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. వ్యాధి నిర్ధరణ.. వైరస్‌కు సరైన టీకా, చికిత్స లేకపోవడం సవాళ్లుగా మారాయని తెలిపారు. కేసుల సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉండొచ్చని భావిస్తున్నారు. ఈనేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) హెచ్చరికలు జారీ చేసింది. ప్రాంతీయంగా ఈ వ్యాధి మరింత వ్యాపించే ప్రమాదం ఉందని పేర్కొంది. ఇక, ఉగాండాలో 19 ఎబోలా కేసులు నిర్ధరణ అయ్యాయి. కాగా.. రెండు మరణాలు చోటుచేసుకున్నాయి.



## ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తున్నాం

- ధనిక రాష్ట్రాన్ని అప్పలకుప్ చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం
- పేదలకు సన్నబియ్యం ఇవ్వాలని బిఆర్ఎస్ ఆలోచించలేదు
- ఇచ్చిన హామీ మేరకు ఇప్పటి వరకు 76వేల ప్రభుత్వ ఉద్యోగాల కల్పన
- తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరలకు కొంటున్న ఘనత మాదే
- జనగామ జిల్లా పర్యటనలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

**జనగామ,జూన్ 9((హైదరాబాద్ మిర్రర్)):**

ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర మంత్రివర్గం 18 గంటలు పనిచేస్తుంటే.. బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఏదో ఒక అభాండం వేస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు.




## పేదల ఆశలు నెరేవరుస్తున్న ప్రజా ప్రభుత్వం

పదేళ్ల బిఆర్ఎస్‌లో అభివృద్ధి శూన్యం

అశ్వారావుపేటలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన పొంగులేటి

**భద్రాద్రి కొత్తగూడెం,జూన్9((హైదరాబాద్ మిర్రర్)):**

గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదవాడి ఆశలను నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధ్వజమెత్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో పలు అభివృద్ధి పనులను ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ , జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతును రాజును చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశామని, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్ , డైట్ ఛార్జీల పెంపు వంటి నిర్ణయాలతో ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.




మొదటిపేజీ తరువాయి

# తిరస్కరణ

కాంగ్రెస్ తమ ఎమ్మెల్యేలను కర్ణాటకకు తరలించి క్రాస్ ఓటింగ్‌ను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తోంది. ఇక, మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ నిర్ణయాన్ని కాంగ్రెస్ సవాలు చేస్తుందా? లేదా ప్రత్యామ్నాయ వ్యూహంతో ముందుకు వెళ్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. ఇదిలావుంటే మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను మధ్యప్రదేశ్ ఎన్నికల అధికారి తిరస్కరించడంపై ఆ పార్టీ స్పందించింది. బుధవారం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను తిరస్కరించడం ప్రజాస్వామ్య ప్రక్రియను దెబ్బతీయడానికి బీజేపీ చేసిన బహిరంగ ప్రయత్నమని ఆయన అభివర్ణించారు. ఆమె నామినేషన్‌లో ఏదైనా తప్పు లేదా వివరాలను వెల్లడించలేదనే ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి, అవాస్తవమైనవని పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీకి దక్కాల్సిన స్థానాన్ని లాక్కోవడానికి చేసిన నిరాశాజనకమైన ప్రయత్నం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి తమ వైపు తిప్పుకునే బీజేపీ కుట్రలు విఫలమవుతున్నాయని గ్రహించిన తర్వాత, వారు ఇంత దిగజారిపోయి మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను తిరస్కరించారని వివరించారు. ఇది రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై బీజేపీకి ఉన్న నిబద్ధత ఎంత బూటకమో మరోసారి నిరూపిస్తోందని తెలిపారు. ప్రతి దశలోనూ బీజేపీ ఏదో ఒక రూపంలో ఓట్ల చోరీ చేయడానికే ప్రయత్నిస్తుందని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని పట్టపగలు దోచుకునే ఈ చర్యను తాము ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమని కరాకండిగా చెప్పారు. దీనిపై న్యాయపరంగా, రాజకీయంగా, ప్రజల మధ్యన గట్టిగా పోరాడుతామని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. మధ్యప్రదేశ్‌లో మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను తిరస్కరించడం బీజేపీ కుట్ర అని ఆరోపించారు. 'ఓట్ చోరీ', 'ఎస్ఐఆర్' తర్వాత, ఇప్పుడు బీజేపీ 'సీట్ చోరీ'కి పాల్పడుతోందని ధ్వజమెత్తారు. తెలంగాణలో మీనాక్షి నటరాజన్‌పై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని స్పష్టం చేశారు. ఈమేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి పోస్టు పెట్టారు. జైరాం రమేశ్ నేతృత్వంలో కాంగ్రెస్ నాయకత్వం ఎన్నికల కమిషన్‌ను కలిసేందుకు వెళ్లే ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. బీజేపీ గెలవలేక కుట్ర చేసి మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను తిరస్కరించారని ఆగ్రహించారు. ఇది ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ఇలా చేయడం ప్రజల గొంతులను అణచివేయడమే నని చెప్పుకొచ్చారు. ప్రజాస్వామ్యానికి ఇది ఒక చీకటి రోజు అని వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని పౌరులందరూ ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ విషయంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని? న్యాయం జరిగే వరకు పోరాడుతామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

## మొహర్రం ఊరేగింపునకు
# విస్తృత ఏర్పాట్లు

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. మొహర్రం కార్యక్రమాలు నిర్వహించే ఆశు ర్ ఖానాల వద్ద పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆశుర్ ఖానాల పరిసర ప్రాంతాలలో పెండింగ్ లో ఉన్న డ్రైనేజ్, రోడ్లు మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలని, అన్ని చోట్ల హైమాస్ట్ లైట్లను ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని, వాటర్ బోర్డ్ అధికారులు తాగు నీటి సరఫరా చేయాలని, జి.హెచ్.ఎం.సి అధికారులు పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలని అన్నారు. మొబైల్ టాయిలెట్స్ తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్ అండ్ బి అధికారులు బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.మొహర్రం ఊరేగింపు సందర్భంగా ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రధాన ఊరేగింపు ప్రారంభం కానున్న బీబీ–కా–ఆలం పరిసరాల ప్రాంతంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఆశుర్ ఖానాలకు వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సూచించారు. వైద్య శిబిరాలు, అంబులెన్స్ లను కూడా అందుబాటులో ఉంచాలని అన్నారు. సమావేశంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్ సొసైటీ వైస్ ఛైర్మన్ ఫహీం కురేషీ, చార్మినార్, బహదూర్‌పురా, యాకత్ పురా, నాంపల్లి, కార్వాన్, మల్కాజిగిరి ఎమ్మెల్యేలు, మీర్ జుల్ఫెకర్ అలీ, మహమ్మద్ ముబీన్, జాఫర్ హుస్సేన్, మాజిద్ హుస్సేన్, కౌసర్ మొహియుద్దీన్, మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీలు మిర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి, మిర్జా రహ్మత్ బేగ్, వక్ఫ్ బోర్డు ఛైర్మన్, మైనారిటీ్గ ÷నాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబైదుల్లా కొత్వాల్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్(ఊఓచాః) ఎండీ అశోక్ రెడ్డి, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి షఫీఉల్లా, వక్ఫ్ బోర్డు అఇక్ష తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

## మహిళలు ఎదుగుతుంటే
# ఓర్వలేని బిఆర్ఎస్

### ఫ్రీ బస్సు తీసుకొస్తే కళ్లల్లో నిప్పులు పోసుకున్నారు
### మంత్రి సీతక్క ఘాటు విమర్శలు



హైదరాబాద్,జూన్9((హైదరాబాద్ మిర్రర్)):

మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని కాంగ్రెస్ సర్కార్ కోరుకుంటే బీఆర్ఎస్ ఏడుస్తోందని మంత్రి సీతక్క విమర్శించారు. మహిళలు ఎదిగితే బీఆర్ఎస్ ఓర్వలేక పోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల కోసం ఫ్రీ బస్ స్కీమ్ తీసుకొస్తే కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని బీఆర్ఎస్ పై ఫైర్ అయ్యారు. మంగళవారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ ప్రభుత్వం మహిళా శక్తి సభ నిర్వహించింది. మంత్రి సీతక్క ఈ సభకు హాజరై ప్రసగించారు. రాష్ట్రంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు రూ.61 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని తెలిపారు. రూ.2 వేల కోట్ల వడ్డీ డబ్బులను ప్రభుత్వమే చెల్లింస్తుదని చెప్పారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఉపాధి కల్పిస్తున్నామన్నారు. మూడు వేలకు పైగా మహిళా సంఘాలకు ఐకేపీ సెంటర్లు ఇచ్చామని.. వీటి ద్వారా ఆడబిడ్డలకు గతేడాది రూ.159 కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో చదువుకోని 12 లక్షల మంది మహిళలకు చదువు చెప్పిస్తున్నామన్నారు. 60 ఏళ్లు దాటిన మహిళలను కూడా మహిళా సంఘాల్లో చేర్చుతున్నామని తెలిపారు. గ్రామీణ మహిళలు స్వయంగా తయారు చేసే ఉత్పత్తులను ప్రపంచానికి చూపిస్తున్నామని అన్నారు.

మొదటిపేజీ తరువాయి

# ధాన్యం సేకరణలో ప్రతిపక్షాల విమర్శలు అర్థరహితం

ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్నుల ప్రోక్యూర్‌మెంట్ వచ్చే అవకాశం ఉందన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఇంకా పంట సాగవుతుందని చెప్పారు. ప్రతిపక్షాలు చెప్పేవన్నీ అబద్ధాలేనని పేర్కొన్నారు. పౌర సరఫరాల శాఖ కార్యాలయం నుంచి నేరుగా ఆన్‌లైన్‌లో రైతులు, మహిళా సంఘాల అకౌంట్‌లో నగదు వేస్తున్నామని చెప్పారు. మహిళ సంఘాలకు కేంద్ర ప్రభుత్వం నిధుల నుంచి రూ.170 కోట్లు చెల్లించామని వివరించారు.8 లక్షల మెట్రిక్ టన్నుల మొక్క జొన్న కూడా కొనుగోలు చేశామని తెలిపారు. క్వింటాకు రూ.1000 నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇంత బాధ్యతగా కొనుగోలు చేయలేదని చెప్పారు. భవిషత్తులో పాడి ప్రోక్యూర్‌మెంట్‌లో ఏ విధంగా పోవాలని దేశంలో వివిధ రాష్ట్రాల్లో ప్రత్యేక బృందాలు పర్యటిస్తున్నాయని వివరించారు. రాష్ట్రంలో హమాలీల సమస్య అధికంగా ఉందన్నారు.తెలంగాణలో ప్రస్తుతం ఉన్న స్టోరేజ్ సరిపోవడం లేదన్నారు. బుధవారం మేడిగడ్డలో మూడు బ్యారేజీల టెస్టింగ్ పక్రియపై సమీక్ష చేస్తామని చెప్పారు. ఈ మూడు బ్యారేజిల్లో నీళ్లు నింపొద్దని ఇప్పటికే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఎన్‌డీఎస్‌ఏ చెప్పిందని గుర్తు చేశారు. మేడిగడ్డలో నీళ్లు నింపితే కొట్టకుపోతాయని ఎన్‌డీఎస్‌ఏ స్పష్టం చేసిందన్నారు. దేశంలోనే రికార్డ్ స్థాయిలో తెలంగాణలో ధాన్యం కొనుగోళ్లు చేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెంగాణలో ఎక్కువ ధాన్యం ఉత్పత్తి అయ్యిందని.. యాసంగిలో రికార్డ్ స్థాయిలో ధాన్యం కొన్నామని చెప్పారు. రబీ, ఖరీఫ్ సీజన్ కలిపి 147 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని.. ఇన్ని టన్నుల ధాన్యం సేకరణ దేశంలోనే రికార్డ్ అని తెలిపారు. వడ్ల కొనుగోళ్లకు సంబంధించి రూ.35,077 కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు. 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని.. రైతులకు ఇబ్బంది లేకుండా స్థానికంగా ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం 52 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ టార్గెట్ పెట్టిందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 75 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించిందని తెలిపారు. తెలంగాణ పొరుగు రాష్ట్రం ఏపీలో 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు మాత్రమే జరిగిందని పేర్కొన్నారు. దేశంలో ఉత్పత్తి అయ్యే వరిలో 61 శాతం తెలంగాణలోనే అవుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు ద్వారా మహిళా సంఘాలు, పీఏసీలను బలపరుస్తున్నామన్నారు. మహిళా సంఘాల ద్వారా 53 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయించామని.. రూ.171 కోట్లు మహిళా సంఘాలకు ఇచ్చామన్నారు. పీఏసీల ద్వారా 90 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ ధాన్యం కొనుగోలుపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గన్నీ బ్యాగులు అందుబాటులో లేవని దుష్ప్రచారం చేస్తున్నాయని ఫైర్ అయ్యారు. ధాన్యం కొనుగోళ్లపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నాయని మండిపడ్డారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీరుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్‌రెడ్డి బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. దేశంలో ఏ బీజేపీ పాలిత రాష్ట్రంలోనూ.. తెలంగాణలో సేకరించినంతా ధాన్యం సేకరించలేదని తెలిపారు. అలాంటి బీజేపీ నేతలు ఇక్కడ యాత్రలు చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ప్రతిపక్షాలు చెప్పేవి అన్ని అబద్ధాలేనని మండిపడ్డారు. ధాన్యం విషయంపై కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషిని పదిసార్లు కలిశామని తెలిపారు. మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని కోరామని.. కానీ కేంద్రం ఎందుకు కొనుగోలు చేయట్లేదని ప్రశ్నించారు. రైతులపై బీజేపీ వైఖరి స్పష్టం అవుతోందని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా బాధ్యతగా ధాన్యం కొనుగోలు చేయలేదని మంత్రి ఉత్తమ్ చెప్పుకొచ్చారు. భవిషత్తులో పాడి ప్రోక్యూర్‌మెంట్‌లో ఏ విధంగా పోవాలనే అంశంపై.. దేశంలో వివిధ రాష్ట్రాల్లో ప్రత్యేక బృందాలు పర్యటిస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో హమాలీల సమస్య ఎక్కువగా ఉందని ప్రస్తావించారు. మోస్ట్ అడ్వాన్స్ మోడరైజేషన్ సిస్టం తేవాలని తాము నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. తెలంగాణలో ఇప్పుడు ఉన్న స్టోరేజ్ సరిపోవట్లేదని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తున్నాం

### ధనిక రాష్ట్రాన్ని అప్పలకుప్ చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం
### పేదలకు సన్నబియ్యం ఇవ్వాలని బిఆర్ఎస్ ఆలోచించలేదు
### ఇచ్చిన హామీ మేరకు ఇప్పటి వరకు 76వేల ప్రభుత్వ ఉద్యోగాల కల్పన
### తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరలకు కొంటున్న ఘనత మాదే
### జనగామ జిల్లా పర్యటనలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

జనగామ,జూన్ 9((హైదరాబాద్ మిర్రర్)):

ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర మంత్రివర్గం 18 గంటలు పనిచేస్తుంటే.. బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఏదో ఒక అభాండం వేస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే అంతా ఖాళీ చేసిపోయారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు రాష్ట్రాన్ని దోపిడీ చేశారన్నారు. పేదలకు చెందాల్సిన సొమ్మును బీఆర్ఎస్ దోచుకుందని ఆరోపించారు. మంగళవారం నాడు జిల్లాలోని చిల్పూర్ మండలం పల్లగుట్టలో పర్యటించిన భట్టి.. 33/11కెవి సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు పేదలకు సన్నబియ్యం ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి, సంక్షేమం ఆపడం లేదని డిప్యూటీ సీఎం వెల్లడించారు. 76 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. కేంద్ర ప్రభుత్వం వడ్లను ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. కార్పోరేట్ శక్తుల దయాదక్షిణ్యాల కోసం రైతులు ఎదురు చూసేలా కేంద్రం చేస్తోందని విమర్శించారు. ఏ రాష్ట్రంలోనూ వడ్ల కొనుగోళ్లు జరగడం లేదన్నారు. తాము మొక్కజొన్నలు కూడా కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఉచిత విద్యుత్ ఇచ్చింది కానీ డిస్కమ్‌లకు డబ్బులు చెల్లించలేదన్నారు. కానీ ఇప్పుడు డిస్కమ్‌లకు డబ్బులు చెల్లిస్తున్నామని అన్నారు. ఎన్నికల సందర్భంగా నేను, సీఎం ఇక్కడి ప్రజలకు హామీలు ఇచ్చాం. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం' అని భట్టి తెలిపారు. దేవాదుల ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని వ్యాఖ్యానించారు. దేవాదుల ప్రాజెక్టు పనులు త్వరలోనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు.. తడిసిన ధాన్యాన్ని కూడా కొంటున్నామన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఒకప్పుడు వలసల ప్రాంతమని.. కానీ ఇప్పుడు అభివృద్ధి జరుగుతోందన్నారు. రఘునాథపల్లిలో 230ఐ÷ఎ సబ్ స్టేషన్ ఏర్పాటును పరిశీలిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. తడిచిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. 72 లక్షల టన్నుల ధాన్యం సేకరించి రూ.14వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం. రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని కేంద్రం ఎందుకు కొనుగోలు చేయట్లేదు? రాష్ట్రం సేకరించిన మొక్కజొన్నను కూడా కేంద్రం కొనుగోలు చేయాలి. 30 లక్షల పంపుసెట్ల విద్యుత్తు బిల్లులు రూ.14వేల కోట్లు డిస్కమ్‌లకు చెల్లిస్తున్నాం. 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు రూ.5వేల కోట్లు చెల్లిస్తున్నాం. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. గతంలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలుచేస్తున్నాం. దేవాదుల ప్రాజెక్టును గత ప్రభుత్వం గాలికొదిలేసింది. దేవాదులకు నిధులు మంజూరుతో పనులు వేగంగా సాగుతున్నందున ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేస్తాం. రైతులకు రూ.22వేల కోట్ల రుణమాఫీ చేశాం అని వివరించారు.

మొదటిపేజీ తరువాయి

# పేదల ఆశలు నెరేవరుస్తున్న ప్రజా ప్రభుత్వం

### పదేళ్ల బిఆర్ఎస్‌లో అభివృద్ధి శూన్యం
### అశ్వారావుపేటలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన పొంగులేటి

భద్రాద్రి కొత్తగూడెం,జూన్9((హైదరాబాద్ మిర్రర్)):

గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదవాడి ఆశలను నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధ్వజమెత్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో పలు అభివృద్ధి పనులను ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ , జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతును రాజును చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశామని, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్ , డైట్ ఛార్జీల పెంపు వంటి నిర్ణయాలతో ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. పేదవాడి ఆత్మగౌరవం కోసం రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, అందులో కేవలం అశ్వారావుపేట నియోజకవర్గానికే నాలుగు వేల ఇళ్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. చివరి పేదవాడి వరకూ లబ్ధి చేకూరుస్తామని చెప్తూ, భూమి లేని పేద ఆడబిడ్డల కోసం ఐదెకరాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. నాడు కేవలం పింక్ కలర్ పార్టీ వారికి మాత్రమే అందిన లబ్ధి, నేడు ప్రతి పేదవాడికి చేరుతోందని విమర్శించారు. విద్యా వ్యవస్థలో మార్పుల గురించి ప్రస్తావిస్తూ అశ్వారావుపేటలో రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని, ఇక్కడ కులమతాలకు, పేద ధనిక తారతమ్యం లేకుండా సుమారు 2300 మంది విద్యార్థులు చదువుకుంటారని చెప్పారు. దీనితో పాటు త్వరలోనే ఇక్కడ అడ్వాన్స్‌డ్ టెక్నికల్ సెంటర్‌ను కూడా తీసుకురానున్నట్లు ప్రకటించారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అశ్వారావుపేటకు వంద పడకల ఆసుపత్రిని, నర్సింగ్ కాలేజీని మంజూరు చేసినట్లు మంత్రి గుర్తుచేశారు. స్థానికంగా కొమురం భీమ్ అర్బన్ పార్క్ ప్రారంభం, పూసుకుంట కొండ రెడ్ల కోసం నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ పేదవాడి ప్రభుత్వమని, భవిష్యత్తులో ప్రజలందరి ఆకాంక్షలను నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు , పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# ప్రాజెక్టులకు అడ్డుపడ్డానని నిరూపిస్తావా

### నిరూపిస్తే వెంటనే రాజీనామా చేస్తా
### సిఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి సవాల్

న్యూఢిల్లీ,జూన్9((హైదరాబాద్ మిర్రర్)):

తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టులను తాను అడ్డుకుంటున్నానని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం సాధించినా తెలంగాణ ప్రజల బతుకులు మాత్రం మారలేదంటూ కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు తెచ్చి సోకులు చేస్తున్నారంటూ గత బీఆర్ఎస్, ప్రస్తుత రేవంత్ సర్కార్ తీరును ఆయన ఎండగట్టారు. హైదరాబాద్‌లో భూములు మిగిలే పరిస్థితి లేదన్నారు. మంత్రులతోపాటు అందరూ భూ దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం కుదేలయ్యిందని చెప్పారు. ఉద్యోగులకు వేతనాలు ఇచ్చే పరిస్థితి ప్రభుత్వానికి లేదన్నారు.సీఎం రేవంత్ రెడ్డి బెదిరింపులకు తాను భయపడే వ్యక్తిని కానన్నారు. సీఎం రేవంత్ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సీఎం స్థాయిని మరిచి మాట్లాడుతున్నారంటూ రేవంత్‌రెడ్డిపై కిషన్ రెడ్డి నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ రెడ్డిలాగా తాను మాటకారిని కాను.. కానీ మాటపై నిలబడే వ్యక్తిని అని కిషన్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. పదవులు, అధికారం కోసం మాటలు మార్చే వ్యక్తిని తాను కానని స్పష్టం చేశారు. చిల్లర రాజకీయాలు చేయడం తనకు అలవాటు లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ఎక్కడైనా తాను చర్చకు సిద్ధమని అధికార పార్టీ నేతలకు కిషన్‌రెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. మీరిచ్చిన ఏ గ్యారంటీ అయినా అమలు చేశారా? అంటూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని వ్యంగ్యంగా అన్నారు. దోచుకోవడం, దాచుకోవడం, ప్రజలను వంచించడంలో.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొందూ దొందేనని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. బీజేపీ నేతలను సీఎం రేవంత్ రెడ్డి బెదిరిస్తున్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను గమనించాలంటూ తెలంగాణ సమాజానికి ఈ సందర్భంగా సూచించారు. సీఎం రేవంత్‌కు తాము గులాంలు కామన్నారు. తనకు సీఎం రేవంత్‌రెడ్డి సర్టిఫికెట్ అవసరం లేదని మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

మొదటిపేజీ తరువాయి

# దేశ ద్రోహులకు స్థానం లేదు

### భారత్ ధర్మసత్రం కాదు- లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### -ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్

లక్నో,జూన్9((హైదరాబాద్ మిర్రర్)):

దేశ సంస్కృతి, సంప్రదాయాల పట్ల విశ్వాసం లేని వారికి భారతదేశం ఎంతమాత్రం ధర్మశాల కాదని ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. లఖ్‌నవూలో మంగళవారంనాడు జరిగిన శ్రీరామకథా మహోత్సవం ముగింపు వేడుకలో ఆయన మాట్లాడుతూ, శ్రీరాముని ఆదర్శాలు యావద్దేశాన్ని ఏకం చేస్తున్నాయని చెప్పారు. 'భారతదేశం ఎంతమాత్రం ధర్మశాల కాదు. దేశ సంస్కృతి, వారసత్వం, విలువలను గౌరవించే వాళ్లు మాత్రమే ఇక్కడ గౌరవప్రదంగా జీవించవచ్చు. భారతదేశ స్ఫూర్తి, సంప్రదాయాలను అంగీకరించని వాళ్లకి ఇక్కడ స్థానం లేదు' అని యోగి ఆదిత్యనాథ్ అన్నారు. రామాయణ కాలానికి, నవీన భారతానికి మధ్య సారూప్యాన్ని వివరిస్తూ, దుష్టశక్తులు అధికారంలో ఉన్నప్పుడల్లా రాక్షసరాజు రావణాసురిడి కాలంలో ఏవిధంగా దుష్టశిక్షణ జరిగిందో అదే పునరావృత మవుతుందని అన్నారు. ్గ÷శింలోని జనాభా మార్పు కోసం జరుగుతున్న కుట్రలో భాగమే 'లవ్ జిహాద్' అని యోగి ఆదిత్యనాథ్ పేర్కొన్నారు. రామాయణ కాలంలో కూడా ఖాళీగా ఉన్న భూములను మారీచుడు, ఖరదూషణాది రాక్షసులు దురాక్రమణ చేసేవారని, ల్యాండ్ జిహాద్‌కు పాల్పడేవారని అన్నారు. ప్రతి యుగంలోనే దుష్టశక్తులు ఉంటాయని, అయితే సత్యం, మతం పరిరక్షణకు శ్రీరాముడు ఏవిధంగా పాటుపడ్డారో అందరూ తెలుసుకుని కర్తవ్యబద్ధులుకావాలని, అంతా ఐక్యంగా నిలవాలని అన్నారు.

# తలారి హరికృష్ణ ముదిరాజ్ ది ముమ్మాటికీ హత్యే

## నిందితులను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలనీ ప్రజాసంఘాల డిమాండ్

## నిందితులపై హత్యా కేసు నమోదు చేయాలి - బీసీలపై దౌర్జన్యాలను అరికట్టాలి




**తాండూరు, జూన్ 09(హైదరాబాద్ మిర్రర్)::**

బషీరాబాద్ మండలం జీవంగి గ్రామానికి చెందిన యువకుడు తలారి హరికృష్ణ ముదిరాజ్ మృతి కేసులో నిందితులను వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలని ముదిరాజ్ సంఘం, దళిత, మైనార్టీ, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

**ఘటన నేపథ్యం:**

తలారి హరికృష్ణ ఏప్రిల్ 29, 2026న పని నిమిత్తం రుద్రారం గ్రామానికి వెళ్లగా, అదే రోజు మధ్యాహ్నం అనుమానాస్పద స్థితిలో మరణించారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినా, వారు సరైన రీతిలో స్పందించలేదని, ఆధారాలు సేకరించ డంలో విఫలమవ్వడమే కాకుండా, నిందితులను కాపాడే విధంగా వ్యవహరిస్తున్నారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ముదిరాజ్ సంఘం, ప్రజా సంఘాల సహకారంతో పోరాటం కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. ?మంగళవారం తాండూరులో జరిగిన విలేకరుల సమావేశంలో నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ ముదిరాజ్ (తాండూర్ పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు), కె. శ్రీనివాస్ (సీఐటీయూ ప్రధాన కార్యదర్శి), అబ్దుల్ వాహాబ్ (టి ఎస్ ఎం ఎస్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు), కే. చంద్రయ్య (ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు), గుమ్మడి రత్నం (కెవిపిఎస్ నాయకులు), మొహమ్మద్ సాధిఖ్ (టి ఎస్ ఎం ఎస్ పి ఎస్ తాండూర్ పట్టణ ఇంచార్జ్), బలరాం (ఎం ఆర్ పి ఎస్ తాండూర్ టౌన్ ప్రెసిడెంట్), మంతట్టి రాజు ముదిరాజ్, శానప్ప ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**హెచ్చరిక:**

ఒకవేళ నిందితులను వెంటనే అరెస్ట్ చేయకపోతే, జూన్ 11న తాండూర్ ఆర్డీవో కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహిస్తామని ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు.

# సామాజిక ఉద్యమాల సృష్టికర్త ఎమ్మార్పీఎస్ - దుబ్బ రామకృష్ణ

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 09(హైదరాబాద్ మిర్రర్):**

సామాజిక ఉద్యమాల సృష్టికర్త ఎమ్మార్పీఎస్ ఉద్యమమని యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ అన్నారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి అధ్యక్షతన సమావేశం నిర్ణయించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా దుబ్బ రామక్రిష్ణ పాల్గొని వారు మాట్లాడుతూ ఈ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా భారతదేశంలో అనేకమైన సామాజిక ఉద్యమాలు సృష్టించి విజయం సాధించిన చరిత్ర ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఉందని ఆయన అన్నారు. మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 30 సంవత్సరాల క్రితం ఏర్పడినటువంటి ఎమ్మార్పీఎస్ (దండోరా) ఉద్యమం ఆనాటి నుంచి నేటి వరకు అనేక ఉద్యమాలకు నాంది పలుకుతుందని వారు అన్నారు. ఎక్కడ ఏ జాతికి అన్యాయం జరిగిన న్యాయం వైపు ఉండి కొట్లాడే సంఘం ఎమ్మార్పీఎస్ అని అన్నారు. రాష్ట్రంలో వచ్చిన ఆరోగ్యశ్రీ పథకం కావచ్చు, వికలాంగుల, వితంతువుల పింఛన్లే కావచ్చు అన్నిటికీ ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితమే అని వారన్నారు. అదే విధంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ఎమ్మార్పీఎస్ ది కీలక పాత్ర అని ఆయన అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితంగా వచ్చినటువంటి ఎస్సీ వర్గీకరణ ఫలాలను మాదిగ, మాదిగ ఉపకులాలన్నీ కూడా అందుకోవాలని అందులో భాగంగానే మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామాలకు తరలండి (గో టు విలేజ్) కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ నిర్వహిస్తుందని దాన్ని మండల వ్యాప్తంగా విజయవంతం చేయడానికి అందరూ కృషి చేయాలని వారు కోరారు ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సంస్థాన్ నారాయణపూర్ మండల కన్వీనర్ గా పండి రాకేష్ ను, మండల కో కన్వీనర్ గా చెరుకుపల్లి హరికాంత్ ను జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ ప్రకటించి నియామక పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, అడ్వకేట్ కట్టెల లింగస్వామి, మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు కలకంద సంజీవ, ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్, సీనియర్ నాయకులు వలిగొండ యాదయ్య, ఆర్.బి రాములు, కట్టెల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.





# నాదర్గుల్లో శ్రీ వాసన్స్ అకాడమీ ఆఫ్ ఎక్సలెన్స్ 10వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

**బాలాపూర్ (హైదరాబాద్ మిర్రర్)**

నాదర్గుల్ గ్రీన్ హోమ్స్ కాలనీ సమీపంలోని శ్రీ వాసన్స్ అకాడమీ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్స్‌లో అకాడమీ 10వ వార్షికోత్సవ వేడుకలు మరియు నూతన శాఖ ప్రారంభోత్సవ కార్యక్రమం ఈనెల 6న అకాడమీ చైర్మన్ వాణి, మేనేజింగ్ డైరెక్టర్ సంపత్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి హాజరై నూతన అకాడమీని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ పది సంవత్సరాలుగా విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందిస్తున్న శ్రీ వాసన్స్ అకాడమీ ఆఫ్ ఎక్సలెన్స్ ఇప్పటికే పలు ప్రాంతాల్లో తన సేవలను విస్తరించింది. తాజాగా నాదర్గుల్ లో నూతన శాఖను ప్రారంభించడం విశేషం. అకాడమీలో కరాటే, డ్యాన్స్, మ్యూజిక్, ట్యూషన్స్ మరియు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌లు నిర్వహించబడుతున్నాయని, దీనికి సంబంధించిన సర్టిఫికెట్స్ కూడా యూనివర్సిటీలో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు కరాటే రంగానికి చెందిన నరేంద్ర, శ్రీనివాస్, సాయి కుమార్, అశోక్ చక్రవర్తి, నాదర్గుల్ ప్రాంతానికి చెందిన రాజకీయ నాయకులు యల్చల మమత సుదర్శన్ రెడ్డి, ఇంద్రసేన, కోటగిరి జంగయ్య, కుమార్ గౌడ్, నరేష్ చారి, లక్ష్మీ యాదవ్ తదితరులు పాల్గొని అకాడమీ అభివృద్ధికి శుభాకాంక్షలు తెలియజేశారు.






# ఫ్యూచర్ సిటీలో సీఎం రేవంత్ రెడ్డి సభ విజయవంతం చేద్దాం

**బాలాపూర్ (హైదరాబాద్ మిర్రర్)**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలో ఫ్యూచర్ సిటీ డిపార్ట్మెంట్ అథారిటీ నూతన కార్యాలయ పనులను మరియు సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు సంబంధించిన పనుల పరిశీలన కోసం విచ్చేసిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిని సన్మానంతో స్వాగతించిన గుడ్ల శ్రీనివాస్ మహారాజ్, పుట్టగల జగన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివగల యాదయ్య తదితరులు. నేడు జరగబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు ప్రజలు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని గుడ్ల శ్రీనివాస్ తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాల నిర్మాణాన్ని అడ్డుకునే ప్రయత్నాలు సిగ్గుచేటు - సుర్వి రవిగౌడ్

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 09(హైదరాబాద్ మిర్రర్):**



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెరువు గ్రామంలో ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణం కోసం రాత్రింబవళ్లు కష్టపడుతున్న కార్మికులకు తాత్కాలిక వసతి కల్పించడాన్ని కూడా రాజకీయ వివాదంగా మార్చే ప్రయత్నం చేయడం అత్యంత దురదృష్టకరం. మన గ్రామ పంచాయతీ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించాలనే సంకల్పంతో, మన గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ విజ్ఞప్తి మేరకు ఈఎల్వీ భాస్కర్ ఫౌండేషన్ సహకారంతో లక్షల రూపాయల విలువైన పాఠశాల భవనం నిర్మాణం జరుగుతుంటే దానికి సహకరించాల్సింది పోయి, కార్మికులను ప్రభుత్వ భవనాలలో ఉంచారని ఫిర్యాదులు చేయడం అభివృద్ధి వ్యతిరేక రాజకీయాలకు నిదర్శనం. పాఠశాల భవనం కోసం బీహార్ నుండి వచ్చిన మేస్త్రీలు, కార్మికులు గ్రామ ప్రజల పిల్లల భవిష్యత్తు కోసం పనిచేస్తున్నారు. వారు ఏ రాజకీయ పార్టీ కార్యాలయం కోసం రాలేదు, ఏ నాయకుడి వ్యక్తిగత పనుల కోసం రాలేదు. గ్రామ ప్రభుత్వ పాఠశాల నిర్మాణం కోసమే వచ్చారు. ఈ విషయం తెలిసి కూడా ఫిర్యాదులు చేయడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో గ్రామ ప్రజలకు అర్థమవుతోంది. దశాబ్దాలుగా గ్రామంలో ప్రభుత్వ పాఠశాల పరిస్థితి ఎలా ఉందో పట్టించుకోని వారు, ఇప్పుడు ఆధునిక పాఠశాల నిర్మాణం జరుగుతుంటే అడ్డంకులు సృష్టించడం ప్రజలు గమనిస్తున్నారు. అభివృద్ధిని చూసి ఆనందించలేని వారు కనీసం అడ్డుపడకుండా ఉండాలి. గ్రామ పిల్లల భవిష్యత్తు కోసం జరుగుతున్న కార్యక్రమాలను రాజకీయ కక్ష సాధింపుకు వేదికగా మార్చడం మానుకోవాలి. నిర్మాణ పనులను ఆపాలని చూసే ప్రతి ప్రయత్నాన్ని గ్రామ ప్రజలు తీవ్రంగా ఖండిస్తారు. ప్రజల సంక్షేమం కోసం చేసే పనులను విమర్శించే వారికి ప్రజలే తగిన సమయంలో తగిన సమాధానం చెబుతారు. గ్రామాభివృద్ధి కోసం పని చేసే వారిని ప్రోత్సహించండి. అభివృద్ధిని అడ్డుకునే రాజకీయాలకు ప్రజల మధ్య చోటు లేదని మరోసారి స్పష్టం చేస్తున్నాము.

# వీణా విజయన్‌కు ఇడి నోటీసులు

## 12న కొచ్చిలో విచారణకు హాజరు కావాలని ఆదేశం

**తిరువనంతపురం,జూన్9((హైదరాబాద్ మిర్రర్)):**

సీఎమ్ఆర్ఎల్–ఎక్సాలాజిక్ ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్స్ కేసుకు సంబంధించి 'ది ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్' కేరళం మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూతురు వీణా విజయన్‌కు సమన్లు జారీ చేసింది. జూన్ 12వ తేదీన శుక్రవారం కొచ్చిలోని ఆఫీస్‌లో విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. వీణా విజయన్‌తో పాటు 9మందికి ఈడీ సమన్లు జారీ చేసింది. పినరయి విజయన్ కుమార్తె వీణా విజయన్‌కు చెందిన ఐటీ కన్‌స్టలెన్సీ సంస్థ ఎక్సాలాజిక్ సొల్యూషన్స్.. ప్రైవేట్ మైనింగ్ కంపెనీ అయిన సీఎమ్ఆర్ఎల్‌తో ఓ ఒప్పందం చేసుకుంది. ఆ ఒప్పందం కింద సీఎమ్ఆర్ఎల్ కంపెనీ.. వీణా విజయన్ కంపెనీకి 1.72 కోట్ల రూపాయల నుంచి 2.78 కోట్ల రూపాయల వరకు చెల్లించింది. అయితే, ఎక్సాలాజిక్ సొల్యూషన్స్.. సీఎమ్ఆర్ఎల్ కంపెనీకి ఎలాంటి ఐటీ సేవలు అందించకుండానే ఈ మొత్తాన్ని చెల్లించినట్లు దర్యాప్తులో తేలింది. ముఖ్యమంత్రితో ఉన్న కుటుంబ సంబంధాల వల్లే ఈ అక్రమ చెల్లింపులు జరిగాయని ఆదాయపు పన్ను శాఖ పేర్కొంది. నేపథ్యంలోనే సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ వీణా విజయన్‌పై కంపెనీల చట్టం కింద కేసు నమోదు చేసింది. అంతేకాదు.. ఈ నిధుల మళ్లింపుపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీ లాండరింగ్ చట్టంకింద విచారణ చేపట్టింది. ఈ కేసులో ఈడీ విచారణను రద్దు చేయాలని కోరుతూ సీఎంఆర్ఎల్ సంస్థ కేరళం హైకోర్టును ఆశ్రయించింది. మే 26వ తేదీన విచారణ చేపట్టిన న్యాయస్థానం.. సీఎంఆర్ఎల్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. కోర్టు తీర్పునిచ్చిన మరుసటి రోజే ఈడీ అధికారులు రంగంలోకి దిగారు. తిరువనంతపురంలోని విజయన్ అద్దె ఇంటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా మరో 10 ప్రాంతాల్లో సోదాలు చేశారు. ఇప్పుడు వీణా విజయన్‌కు నోటీసులు ఇచ్చారు.

# బాసర గోదావరిలో ముగ్గురి గల్లంతు

## గజ ఈతగాళ్ల సాయంతో మృతదేహాలు వెలికితీత

## మృతులు హైదరాబాద్ వాసులుగా గుర్తింపు

**నిర్మల్,జూన్9((హైదరాబాద్ మిర్రర్)):**

నిర్మల్ జిల్లా బాసరలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు సోదరులు గోదావరి నదిలో పుణ్యస్నానం చేస్తూ మంగళవారం గల్లంతయ్యారు. సాయంత్రం వారి మృతదేహాలు బయట పడ్డాయి. ఈ ఘటనతో వారి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఈ ఘటనపై బాసర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..హైదరాబాద్‌లోని కాచిగూడ చప్పల్ బజార్ ప్రాంతానికి చెందిన కుటుంబ సభ్యులు బాసరలోని జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనం కోసం ఇవాళ వచ్చారు. దర్శనానికి ముందు గోదావరి నదిలో పుణ్యస్నానం చేస్తుండగా ముగ్గురు సోదరులు నీటిలో మునిగిపోయారు. మాచారం అందుకున్న వెంటనే పోలీసులు, రెస్క్యూ బృందాలు, గజ ఈతగాళ్లతో రంగంలోకి దిగి గాలింపు చర్యలు చేపట్టాయి. కొన్ని గంటల పాటు గాలించాక.. ముగ్గురి మృతదేహాలను వెలికితీశారు గజ ఈతగాళు.. మృతులను చెందిన చంద్రశేఖర్ (38), రామచందర్ (36), మల్లేశ్ కుమార్ (31)గా గుర్తించారు. ముగ్గురూ సొంత అన్నదమ్ములేనని అధికారులు తెలిపారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు సోదరులు ఒకేసారి మృతిచెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటన బాసర, కాచిగూడలో తీవ్ర విషాద ఛాయలు నింపగా, స్థానికులను కూడా కలచివేసింది.

# ధరల పెరుగుదలపై ప్రజా పోరాటం ఉధృతం చేయాలి

## జూన్ 10న కలెక్టర్ కార్యాలయం ఎదుట సీపీఐ ధర్నా

**రామకృష్ణాపూర్,జూన్ 9:హైదరాబాద్ మిర్రర్**

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10వ తేదీన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్,పట్టణ కార్యదర్శి మిట్టపెల్లి శ్రీనివాస్ ప్రజలకు పిలుపునిచ్చారు. రామకృష్ణాపూర్ లోని సీపీఐ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ,పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదల కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ధరలను నియంత్రించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలకు భారీ ఎత్తున సబ్సిడీలు అందజేస్తున్న ప్రభుత్వం, సామాన్య ప్రజల జీవన భారం తగ్గించే దిశగా గ్యాస్,పెట్రోల్,డీజిల్‌పై సబ్సిడీలు అందించి ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.దేశంలో నిరుద్యోగం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల ఆదాయాలు పెరగకపోవడం, మరోవైపు నిత్యావసర వస్తువులు,ఇంధన ధరలు పెరగడం వల్ల సాధారణ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు.ప్రజల జీవన ప్రమాణాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలని కోరారు.ఈ నేపథ్యంలో జూన్ 10న మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నా కార్యక్రమంలో సీపీఐ నాయకులు,ప్రజా సంఘాల ప్రతినిధులు,కార్యకర్తలు,




మహిళలు,యువతతో పాటు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ మీడియా సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఇప్పకాయల లింగయ్య,జిల్లా సమితి సభ్యులు మిట్టపెల్లి పౌల్, కాదండి సాంబయ్య,మామిడి గోపి,నక్క వెంకటస్వామి, ఎగూడ మొండి,మున్సిపల్ కౌన్సిలర్లు మద్దెల శంకర్, మినుగు ముని,మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి గాజుల మనక్క,మహిళా నాయకురాలు నరెడ్ల కల్పన, సీపీఐ నాయకులు ఈరవేణి రవీందర్,ముతుకుల రాజు, మాదాసు శంకర్,గుమ్ముల శ్రీనివాస్,చీర్ల ముకుందరెడ్డి, కారుకూరి రాయలింగు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అదృశ్యం

**బాలాపూర్ (హైదరాబాద్ మిర్రర్)**



బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 42 సంవత్సరాల మహిళ అదృశ్యమైనట్లు బాలాపూర్ పోలీస్టేషన్లో కేసు నమోదు అయింది. బాలాపూర్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం షహీన్ నగర్ బిస్మిల్లా కాలనీలో నివాసం ఉండే షహీన్ బేగం వయస్సు 42, ఈనెల 7న సాయంత్రం నాలుగున్నర సమయంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోవడం జరిగిందని, ఈ మహిళ భర్త అయినా వసిముల్లా ఖాన్ తన బంధువుల దగ్గర మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో బాలాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని, ఆచూకీ తెలిసినవారు బాలాపూర్ పోలీసులకు సమాచారం అందించాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలుకుదాం

## : వల్లపు సుభాన్ యాదవ్

**బాలాపూర్ (హైదరాబాద్ మిర్రర్)**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం ఫ్యూచర్ సిటీలో పర్యటించనున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలుకుదామని మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్ తెలిపారు. అత్యాధునిక వసతులతో నిర్మించిన ఫ్యూచర్ సిటీ డెవలప్ మెంట్ అథారిటీ స్కిల్ యూనివర్శిటీ భవనాలను బుధవారం ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని అనంతరం జరిగే బహిరంగ సభలో పాల్గొనాలని నాయకులకు కార్యకర్తలకు వల్లపు సుభాన్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

# భూ పంపిణీ ద్వారానే ఆర్థిక, సామాజిక సమానత్వం వస్తుంది

## మోడీ తీసుకొచ్చిన విబి

- జి రామ్ జి చట్టాన్ని రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయవద్దు

-వ్యవసాయ కూలీల హక్కుల కోసం పోరాడే వ్యవసాయ కార్మిక సంఘం

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## -చర్చ వేదికలో పాల్గొన్న వక్తల పిలుపు

**భువనగిరి, జూన్ 09(హైదరాబాద్ మిర్రర్):**

భూ పంపిణీ ద్వారానే ఆర్థిక, సామాజిక సమానత్వం వస్తుందని ప్రభుత్వ మిగులు భూముల సాధనకై , భూస్వాములు , గ్రామాల్లోని నయా దనికులు ఆక్రమించుకుంటున్న , పోగు చేసుకుంటున్నా భూములను పేదలకు చెందిన నాడే గ్రామాలలో అన్ని రకాల మార్పులు వస్తాయని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ మాజీ నాయకులు బట్టు రామచంద్రయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, పిఎంసి జిల్లా కన్వీనర్ సురుపంగ శివలింగం తెలిపారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో ఈనెల 20, 21 22 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో " వ్యవసాయ కార్మికులు – పాలకుల వైఖరి " పై "చర్చా వేదిక " ను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జల్లెల పెంటయ్య అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచిన నేటికీ లక్షలాదిమంది ప్రజలు సెంటు భూమికి నోచుకోలేదని ఆవేదన వెలిబుచ్చారు. ఉన్నోడు మరింత ధనికుడిగా పేదోడు మరింత పేదవాడిగా పాలకుల విధానాల వల్ల మారుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లక్షల ఎకరాల ప్రభుత్వ భూములతో పాటు , వివిధ పేర్లతో మళ్లీ భూస్వాములు, నయా ధనికులు వందలాది ఎకరాల ఆక్రమించుకుంటున్నారని, పోగు చేసుకుంటున్నారని విమర్శించారు. ఆ భూములను పేదలకు పంచి నాడే ఆర్థికంగా, సామాజికంగా ముందుకు పోయి వారి జీవన



ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. సొంత భూమి ఉంటే ఆ కుటుంబం ఆ భూమి ఆధారంగా వివిధ అనుబంధ రంగాల ద్వారా కుటుంబాన్ని పోషించుకుంటారని తెలిపారు. భూమి ఒక శాశ్వత ఆర్థిక రక్షణ ఇస్తుందని తెలిపారు. భూ సామ్య వ్యవస్థలో జరిగే శ్రమ దోపిడీ, అనిచివేతలను అరికట్టడానికి భూమి ఉపయోగపడుతుందని భూమి కోసం ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వము తీసుకొచ్చిన విబి – జిరాంజీ చట్టాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డుకోవాలని, పాత చట్టమైన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని సూచించారు. అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేదల పక్షాన, వ్యవసాయ కూలీల పక్షాన, ఉపాధి హామీ కార్మికుల పక్షాన నిరంతరం పోరాడుతూ అనేక ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు జయప్రదం కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పిస్ జిల్లా కార్యదర్శి భాస్కర్ నాయక్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి , గంగాదేవి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు సిరిపంగి స్వామి , గుంటోజి శ్రీనివాస్ చారి, సహాయ కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పాల్గొని మాట్లాడగ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు కిషన్ , దొడ్డి బిక్షపతి , బోయ యాదయ్య , వల్లంబట్ల శ్రీనివాసరావు , కొండపురం యాదగిరి , మానే సాలయ్య , చింతకాయల నర్సింహ, అందెల జ్యోతి, చెక్కిళ్ల ఉపేంద్ర , గ్యార అండాలు , చింతల సుదర్శన్ , యాట బాలరాజు, కందుల హనుమంతు , మేడి ముకుందం, గాజుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సరఫరా చేపట్టాలంటూ వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన



## మద్దతు తెలిపిన బిజెపి నేతలు

**బాలాపూర్ (హైదరాబాద్ మిర్రర్)**

మంచినీటి సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటూ జిహెచ్ఎంసి 58వ డివిజన్ లెనిన్ నగర్ లోని డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు ఖాలి బిందెలతో వాటర్ ట్యాంక్ పైకెక్కి నిరసన తెలిపారు. వీరికి మద్దతుగా బిజెపి నేతలు నిరసన కార్యక్రమం చేపట్టారు. జిహెచ్ఎంసి బడంగ్పేట్ సర్కిల్ 58వ డివిజన్ లెగన్ నగర్ లో గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించి ఐదు సంవత్సరాలు కావస్తున్న నేటి వరకు ఈ డబుల్ బెడ్ రూమ్ లకు మంచినీటి సరపరా చేపట్టలేదని, ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యేకు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన నేటి వరకు మంచినీటి సమస్య పరిష్కారం కాలేదని మంచినీటి సమస్య తీరేవరకు వాటర్ ట్యాంక్ పైనుండి దిగేది లేదని తెలపడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న వాటర్ బోర్డు అధికారులు లెనిన్ నగర్ చేరుకొని మంచినీటి సరఫరాకు చర్యలు చేపట్టడం జరిగింది.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ కల్పించాలంటూ కలెక్టర్, డీఈవోలకు టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ విజ్ఞప్తి

**హైదరాబాద్ (హైదరాబాద్ మిర్రర్)**

హైదరాబాద్ జిల్లాలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 2026-27 విద్యా సంవత్సరాల ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) హైదరాబాద్ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు జిల్లా కమిటీ ప్రతినిధులు మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ను కలిసి వినతి పత్రం సమర్పించారు. జిల్లాలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాని ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడంలో బాగంగా వారి పిల్లల చదువులకు సహకరించాలని కోరారు. ప్రస్తుతం జిల్లాలో అనేక మంది జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దాదాపు 80 శాతం మంది జర్నలిస్టులు వేతనాలు సరిగా లేక నెలవారీ ఆదాయం లేక వారి పిల్లలను చదివించుకోలేక, కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లల ఫీజులు కట్టలేకపోతున్నారని, ఈ పరిస్థితిలో జర్నలిస్టుల పిల్లలకు ప్రతి ప్రైవేట్ పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని వారు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక రాయితీలు అమలు చేయాలని కోరారు. రాబోయే 2026-27 విద్యా సంవత్సరం ఆరంభం అయ్యేనాటికి జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ ను కలిసి వారిలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా కన్వీనర్ రవికుమార్, కో-కన్వీనర్లు శ్రీనివాస్ గౌడ్, రవికుమార్, సంతోష్ కుమార్, అడ్వయిజర్ గోవింద్ నాయక్, టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య తదితరులున్నారు. అనంతరం వారు హైదరాబాద్ జిల్లా విద్యాధికారి(డీఈఓ) యాదయ్యను కలిసి వినతిపత్రం సమర్పించారు.



# రాజేంద్రనగర్‌లో బీజేపీ శక్తి కేంద్రాల సమావేశం

## - ఎస్ఐఆర్ ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు

**గండిపేట్ : ( హైదరాబాద్ మిర్రర్ )**

రాజేంద్రనగర్: భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శక్తి కేంద్రాల సమావేశం బీజేపీ కార్యాలయంలో నిర్వహించబడింది. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ ) ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని బీఎల్ఏ-2ల ద్వారా సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గోల్కొండ -గోషామహల్ జిల్లా ఇన్‌చార్జి వై. శ్రీధర్ హాజరై కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ, పోలింగ్ స్టేషన్ల వద్ద బీఎల్‌వోలు 2022 మరియు 2025 ఓటరు జాబితాలను అందుబాటులో ఉంచి, కొత్త ఓటర్ల నమోదుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపు, ఒకటి కంటే ఎక్కువసార్లు జాబితాలో ఉన్న ఓటర్ల పేర్లను గుర్తించి తొలగించడం, ఓటరు వివరాల మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఐదు బూతులు, ఏవీఎం హైస్కూల్‌లోని మూడు బూతుల వద్ద అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలని, ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జి. బాబురావు, గుడిసె యాదయ్య, పి. రవీందర్, ఈ. వేణుగోపాల్, కె. నరసింహ, ఎన్. రవీందర్, పెంటయ్య, రామరెడ్డి, జంగయ్య, శశిధర్, నందిగామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి పనులకు రూ. 2000 వేల కోట్లు మంజూరు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు ఇబ్రహీం

**కూకట్ పల్లి, జూన్ 09 (హైదరాబాద్ మిర్రర్) :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభను రాత్రిం బావళ్ళు నిద్ర హారం లేకుండా వారం రోజుల పాటు హహర్నిశలు కష్టపడి సభను భారీ ఎత్తున విజయవంతం చేసిన పీఏసీ చైర్మన్ శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరేకపూడి గాంధీ ని మంగళవారం ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇబ్రహీం మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇబ్రహీం మాట్లాడుతూ శేర్లింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎల్లవేళలా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు.



# రోడ్ల విస్తరణతోనే ప్రాంతాల అభివృద్ధి

## : జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

## - అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి







గండిపేట్ : ( హైదరాబాద్ మిర్రర్ )

రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉన్నప్పుడే ఏ ప్రాంత మైనా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ జోన్ పరిధిలో జరుగుతున్న రోడ్ల విస్తరణ, నాలాల అభివృద్ధి పనులను మంగళవారం ఆయన ప్రాజెక్ట్స్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అజీమ్ హోటల్ నుంచి బాలాపూర్ వెళ్లే ప్రధాన మార్గంలోని చర్చ్ గేట్ వరకు చేపడుతున్న 80 అడుగుల రోడ్డు విస్తరణ పనుల పురోగతిని సమీక్షించారు. అలాగే బండ్లగూడ నుంచి షాహిన్ నగర్‌కు వెళ్లే మార్గంలో జరుగుతున్న 100 అడుగుల రోడ్డు విస్తరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీకి అనుగుణంగా రహదారుల విస్తరణ అత్యవసరమని పేర్కొన్న జోనల్ కమిషనర్, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రోడ్ల విస్తరణతో పాటు నాలాల విస్తరణ, అభివృద్ధి పనులపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల



అమలులో సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ఈ తనిఖీలలో ఇంజనీరింగ్ విభాగం ఇన్‌చార్జ్ ఎస్‌ఈ నాగేందర్ గౌడ్, ప్రాజెక్ట్స్ విభాగం ఎస్‌ఈ మోహన్ రెడ్డి, డీఈ కాశిఫ్ హుస్సేన్, ఏఈ ఖాజా ఫైజల్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తికుంట అభివృద్ధికి వినతి

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై జోనల్ కమిషనర్‌కు విజ్ఞప్తి

గండిపేట్ : ( హైదరాబాద్ మిర్రర్ )

భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే గణేశ్ నిమజ్జన కార్యక్రమాలను మరింత సౌకర్యవంతంగా నిర్వహించేందుకు పత్తికుంట (వినాయక చెరువు) అభివృద్ధి చేయాలని సమితి ప్రతినిధులు రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి సెంట్రల్ కమిటీ సభ్యుడు నారగూడెం మల్లారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ప్రతి సంవత్సరం రాజేంద్రనగర్, కిస్మత్పూర్, బండ్లగూడ, హైదర్‌గూడ, ఉప్పర్‌పల్లి, అత్తాపూర్, ప్రేమావతిపేట్, శివరాంపల్లి, కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి, చంద్రాయణగుట్ట, కార్వాన్, లంగర్‌హౌస్‌తో పాటు మొయినాబాద్, శంకర్‌పల్లి మండలాల పరిసర ప్రాంతాల నుంచి సుమారు 20 వేల వరకు గణేశ్ విగ్రహాలు పత్తికుంటలో నిమజ్జనం చేస్తున్నట్లు తెలిపారు. విగ్రహాల సంఖ్య పెరగడంతో చెరువులో పూర్తిస్థాయిలో నిమజ్జనం కాకుండా కొన్ని విగ్రహాలు పైకి తేలిపోతుండటంతో భక్తులు, నిర్వాహకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 150 అడుగుల పొడవు, 50 అడుగుల వెడల్పు, 20 అడుగుల లోతుతో ప్రత్యేక గుంత తవ్వించి, మూడు క్రేన్లు పనిచేసే విధంగా రిటైనింగ్ వాల్, ప్లాట్‌ఫామ్ నిర్మించి నిమజ్జన ఏర్పాట్లు చేయాలని కోరారు. వినతిపత్రం స్వీకరించిన అనంతరం జోనల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ నరేందర్ గౌడ్, డీఈ యాదయ్య, ఏఈ నర్సింహమూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ ఆనంద్‌లతో కలిసి పత్తికుంట చెరువును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పొన్నమోని మల్లేష్ యాదవ్, డొప్పు సత్యనారాయణ ముదిరాజ్, సాబాధ విజయ్ కుమార్, విక్రమ్ చారి, సాయితేజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# పాలమాకులలో రూ.1.56 కోట్ల పొదుపు సంఘాల నిధుల కుంభకోణం

## హైదరాబాద్--బెంగళూరు జాతీయ రహదారిపై ఆందోళనకు దిగిన మహిళలు

గండిపేట్: హైదరాబాద్ మిర్రర్



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలో మహిళా పొదుపు సంఘాల నిధుల దుర్వినియోగం సంచలనం సృష్టించింది. మహిళలకు తెలియకుండా వారి పేర్లపై రుణాలు తీసుకుని, సంతకాలు, వేలిముద్రలను దుర్వినియోగం చేస్తూ సుమారు రూ.1.56 కోట్ల మేర నిధులు అక్రమంగా మళ్లించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. తమ కష్టార్జిత పొదుపు సొమ్ము మాయమైందని ఆవేదన వ్యక్తం చేసిన బాధిత మహిళలు హైదరాబాద్--బెంగళూరు జాతీయ రహదారి పై ఆందోళనకు దిగారు. దీంతో కొంతసేపు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సంఘటనపై స్పందించిన అధికారులు పూర్తి స్థాయి విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తమ డబ్బులు తిరిగి ఇప్పించి న్యాయం చేయాలని బాధిత మహిళలు డిమాండ్ చేస్తున్నారు. రూపాయి రూపాయి కూడబెట్టి దాచుకున్న సొమ్మును కాజేయడం అమానుషం. బాధ్యులను శిక్షించి, మా నిధులను తిరిగి ఇవ్వాలి అని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.



# మహిళా సాధికారతకు కొత్త దిశ: శంషాబాద్‌లో ఆర్టీసీ అద్దె బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



గండిపేట్ : ( హైదరాబాద్ మిర్రర్ )






మహిళలను ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దే దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆర్టీసీ బస్సులను అద్దె ప్రాతిపదికన నడిపించే అవకాశాన్ని కల్పిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న వినూత్న పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 400 సరికొత్త బస్సులను ప్రారంభించింది. ఈ మహత్తర కార్యక్రమంలో భాగంగా శంషాబాద్‌లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ స్థానిక మహిళా సంఘానికి కేటాయించిన ఆర్టీసీ అద్దె బస్సును రిబ్బన్ కట్ చేసి, పచ్చజెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు కల్పించి బస్సుల కొనుగోలుకు ప్రభుత్వం పూర్తి మద్దతు అందిస్తోందని తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళలకు స్థిరమైన ఉపాధి, నిరంతర ఆదాయం లభించడంతో పాటు కుటుంబాల ఆర్థిక స్థితి మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. మహిళలు కేవలం గృహ నిర్వహణకే పరిమితం కాకుండా వ్యాపార, రవాణా రంగాల్లోనూ ముందుకు రావాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పానికి ఈ పథకం నిదర్శనమని అన్నారు. మహిళా సాధికారతకు ఇది ఆదర్శవంతమైన నమూనాగా నిలుస్తుందని అభిప్రాయ పడ్డారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో బస్సుల నిర్వహణ వల్ల టీజీఆర్టీసీలో బస్సుల కొరత కొంతవరకు తీరడంతో పాటు మహిళలకు దీర్ఘకాలిక ఆదాయ వనరు ఏర్పడుతుందని ఎమ్మెల్యే వివరించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రేట్ నికోబార్ ఎయిర్‌పోర్ట్‌కు కేంద్రం అనుమతి

## మలక్కా జలసంధికి అతిసమీపంలో జీఎన్ఐ ప్రాజెక్టు

న్యూఢిల్లీ,జూన్9((హైదరాబాద్ మిర్రర్)):

గ్రేట్ నికోబార్ ఎయిర్‌పోర్ట్‌కు కేంద్రం అనుమతులు ఇచ్చింది. రూ.13వేల కోట్లతో పౌర-సైనిక విమానాశ్రయాన్ని నిర్మించనుంది. ఐఎన్ఎస్ బాజ్ వద్ద ఇప్పటికే ఉన్న నావికాదళ విమానాశ్రయాన్ని విస్తరించే ఆలోచనను పక్కనపెట్టింది. పర్యావరణపరంగా వైవిధ్యమైన ద్వీపంలో రూ.81వేల కోట్లతో ప్రకటించిన గ్రేట్ నికోబార్ ఐలాండ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఇప్పటికే రాజకీయ దుమారం రేపుతోంది. ఈక్రమంలోనే ప్రభుత్వం నుంచి అనుమతులు రావడం గమనార్హం. పౌర, సైనిక అవసరాలు తీరేలా గలాథియా బే సమీపంలోని చింగెన్ వద్ద ఈ ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించనున్నట్లు తెలుస్తోంది. భౌగోళిక పరిమితుల వల్ల ఇప్పటికే ఉన్న ఐఎన్ఎస్ బాజ్ ఎయిర్‌స్టేషన్ వద్ద రన్‌వేను విస్తరించేందుకు దీర్ఘకాలికంగా ఉన్న ప్రణాళికను పక్కనపెట్టాల్సి వచ్చింది. రానున్న ఐదేళ్లలో దీని నిర్మాణం పూర్తికావొచ్చని సమాచారం. నికోబార్ దీవి మలక్కా జలసంధికి అతిసమీపంలో ఉండటంతో జీఎన్ఐ ప్రాజెక్టు వ్యూహాత్మక ప్రాధాన్యం సంతరించుకుందని రక్షణరంగ వర్గాలు వివరించాయి. జలసంధికి సమీపంలోనే యుద్ధ నౌకలు, వైమానిక సదుపాయాలు ఉండటం నిఘాకు ఎంతో కీలకం కానుందన్నాయి. చైనాకు చెందిన 80 శాతం చమురు, 70 శాతం సహజవాయువు మలక్కా జలసంధి మీదుగా రవాణా అవుతుందని వెల్లడించాయి.

# తెలంగాణ ఆత్మగౌరవ గీతానికి చిరస్మరణీయ నివాళి

## ఘట్కేసర్‌లో 'అందెశ్రీ స్మృతి వనం' ఏర్పాటు -స్మృతి వనం పనులను పరిశీలించిన మంత్రి అడ్లూరి

హైదరాబాద్,జూన్9((హైదరాబాద్ మిర్రర్)):

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని తన కలంతో ప్రజల్లో రగిలించిన మహాకవి, ప్రజా గాయకుడు, రాష్ట్ర గేయ రచయిత అందెశ్రీ స్మృతిని చిరస్థాయిగా నిలిపేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్ పక్కన ఏర్పాటు చేయనున్న 'అందెశ్రీ స్మృతి వనం' స్థలాన్ని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ చరిత్రలో అందెశ్రీది ప్రత్యేక స్థానం అని పేర్కొన్నారు. తన గీతాలు, రచనల ద్వారా తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు అందెశ్రీ సేవలకు గుర్తింపుగా ఈ స్మృతి వనాన్ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఘట్కేసర్‌లో ప్రభుత్వం ఎకరం 22 గుంటల భూమిని ఇందుకోసం కేటాయించిందని మంత్రి వెల్లడించారు. ఇది కేవలం ఒక ఉద్యానవనం మాత్రమే కాకుండా, తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే స్మారక క్షేత్రంగా రూపుదిద్దుకోనుందని చెప్పారు. అందెశ్రీ జీవిత విశేషాలు, ఉద్యమంలో ఆయన పాత్ర, సాహిత్య సేవలను భావితరాలకు చేరవేసే విధంగా స్మృతి వనాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ చరిత్రను, ఉద్యమ స్ఫూర్తిని యువతకు పరిచయం చేసే జ్ఞాపక చిహ్నంగా ఈ ప్రాంగణం నిలవాలన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ... స్మృతి వనం అభివృద్ధి కోసం ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.4 కోట్ల అంచనా వ్యయంతో ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. త్వరలోనే టెండర్ల పక్రియ ప్రారంభించి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. అభివృద్ధి పనులు పూర్తయిన అనంతరం స్మృతి వనాన్ని నిర్వహణ కోసం హెచ్ఎండీఏకు అప్పగించనున్నట్లు చెప్పారు. స్మృతి వనంలో అందెశ్రీ విగ్రహం, ఆయన జీవిత చరిత్రను ప్రతిబింబించే శిలాఫలకాలు, తెలంగాణ ఉద్యమ గీతాల ప్రదర్శన గ్యాలరీ, సాహిత్య వేదిక, పచ్చదనంతో కూడిన ప్రత్యేక ఉద్యానవనం, సందర్శకులకు అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేసే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని గీతంగా మలిచిన మహాకవి అందెశ్రీకి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ గౌరవం, తెలంగాణ సాంస్కృతిక చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనుంది.

# బూత్ గెలిస్తేనే ఎన్నిక గెలిచినట్టే..

## కాంగ్రెస్ శ్రేణులు సమష్టిగా పనిచేయాలి --. మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్

## మాజీ వార్డ్ మెంబర్ కాంగ్రెస్ నాయకుడు సోమ శ్రీనివాస్ గుప్తా

గండిపేట్ : ( హైదరాబాద్ మిర్రర్ )

కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్‌లో మాజీ వార్డ్ మెంబర్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సోమ శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో ఆయన నివాసంలో బూత్ కమిటీల సమావేశం ఘనంగా నిర్వహించారు. బాబుల్ రెడ్డి నగర్ పరిధిలోని మొత్తం తొమ్మిది పోలింగ్ బూత్‌ల కమిటీల సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు. బాబుల్ రెడ్డి నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఐదు పోలింగ్ బూత్‌లు, విద్యానికేతన్ విద్యాలయంలో నాలుగు పోలింగ్ బూత్‌లు ఉండగా, అన్ని బూత్‌ల కమిటీలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సోమ శ్రీనివాస్ గుప్తా తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్ హాజరై మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతానికి బూత్ కమిటీలు వెన్నెముకలని అన్నారు. పార్టీ కార్యకర్తలు కేవలం ఎన్నికల సమయంలోనే కాకుండా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములు అవుతూ పార్టీ సిద్ధాంతాలను ఇంటింటికీ తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. బూత్ బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుంది.. బూత్ గెలిస్తేనే



ఎన్నిక గెలిచినట్టే" అని పేర్కొన్న ప్రేమ్ దాస్ గౌడ్, ప్రతి బూత్ కమిటీ సభ్యుడు తన పరిధిలోని ఓటర్లతో నిరంతర సంబంధాలు కొనసాగించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి పార్టీపై మరింత విశ్వాసం పెంచాలని కోరారు..లిసోమ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ, బూత్ స్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేయడం ద్వారా రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి బలమైన పునాది వేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త పార్టీ కోసం అంకితభావంతో పనిచేసి ప్రజల మద్దతు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు డివిజన్ అధ్యక్షుడు ధనంజయ్, టి. ప్రేమ్ గౌడ్, సరికొండ వెంకటేష్, కాశిగారి యాదగిరి, మాధవరెడ్డి, సుధాకర్ గౌడ్, మార్కండేయ నగర్ కాలనీ వాసులు కోట పవన్ కుమార్ నేత, మామిడి శెట్టి శ్రీనివాస్ నేత, బోనకుర్తి రాము నేత, బాబుల్ రెడ్డి నగర్ కాలనీ వాసులు కాళిదాస్, ఉప్పర్ హనుమంతు, కే. శ్రీనివాసరెడ్డి, ఓం ప్రకాష్, మల్లేష్, జగన్, సురేష్, వి. కృష్ణ, రవి ముదిరాజ్, కిషోర్, కిరణ్, మైముద్, సోమ సందీప్ గుప్తా, రాయుడు, ఏ. శ్రీనివాస్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# మైలార్‌దేవ్‌పల్లి యూపీహెచ్‌సీని సందర్శించిన బీఆర్ఎస్ నేతలు

## - రోగులకు పండ్లు, మంచినీరు పంపిణీ చేసిన ఎస్. వెంకటేష్

గండిపేట్ : ( హైదరాబాద్ మిర్రర్ )

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన ప్రభుత్వ దవాఖానాలు నిర్లక్ష్యానికి గురై దయనీయ పరిస్థితుల్లో కొనసాగుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ)లో సరైన మౌలిక వసతులు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి ఆసుపత్రిని సందర్శించిన వెంకటేష్ అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వైద్య సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పూర్తిగా లోపించిందని, విద్యుత్ సరఫరా లేకపోవడంతో మండుటెండల్లో వచ్చే రోగులు ఉక్కపోతతో అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ఆసుపత్రిలో ఫ్యాన్లు పనిచేయకపోవడం, సరైన వెలుతురు లేకపోవడం వల్ల రోగులతో పాటు వైద్య సిబ్బంది కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన ప్రభుత్వ దవాఖానాల్లో కనీస సౌకర్యాలు లేకపోవడం విచారకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలన అని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితిని ఒక్కసారి పరిశీలించాలి. వైద్యం కోసం వచ్చే పేద ప్రజలకు కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం బాధాకరం. రోగులకు ఇబ్బందులు కలగకుండా తక్షణమే మౌలిక వసతులు కల్పించి ఆసుపత్రి పరిస్థితిని మెరుగుపర్చాలి అని వెంకటేష్ డిమాండ్ చేశారు. అనంతరం ఆసుపత్రికి వచ్చిన రోగులకు మంచినీరు, పండ్లు పంపిణీ చేసి



వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమేష్ ముదిరాజ్, రాము యాదవ్, రాఘవేందర్ యాదవ్, రాజేష్ యాదవ్, మైసిరెడ్డి, అరుణ రెడ్డి, సరిత మహేష్, కొంపల్లి జగదీష్, అశోక్ కుమార్, ప్రవీణ్, వెంకటరమణ, యాదగిరి, భాస్కర్, అనిల్, నాని, చారి, రవి, రిషి తదితరులు పాల్గొన్నారు.





## అత్తాపూర్ పోలీసుల


# చాకచక్యం

### వరుస చోరీ కేసుల నిందితుడు అరెస్ట్, బంగారం

### --వెండి ఆభరణాల స్వాధీనం

గండిపేట్ : ( హైదరాబాద్ మిర్రర్ )

అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తేజస్విని నగర్‌లో రాత్రి సమయంలో జరిగిన ఇంటి చోరీ కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించి నిందితుడిని అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి భారీ మొత్తంలో బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రిషబ్ శుక్లా (21) అనే యువకుడిని జూన్ 9న తేజస్విని నగర్‌లో అదుపులోకి తీసుకుని విచారించగా, అత్తాపూర్, రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధుల్లో నమోదైన పలు చోరీ కేసుల్లో తన ప్రమేయాన్ని అంగీకరించినట్లు వెల్లడించారు. నిందితుడి వద్ద నుంచి ఒక బంగారు గొలుసు, రెండు బంగారు బ్రేస్‌లెట్లు, లాకెట్, రాతి ఉంగరం, రెండు వెండి బిస్కెట్లు, వెండి గ్లాస్, ప్లేట్లు, బౌల్‌లు మరియు మరికొన్ని ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో భాగంగా హైదర్‌గూడ న్యూ ఫ్రెండ్స్ కాలనీ, తేజస్విని నగర్, నందనవనం అపార్ట్‌మెంట్ ప్రాంతాల్లో నమోదైన చోరీ, చోరీయత్నం కేసుల్లో కూడా నిందితుడి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. నేరాలకు పాల్పడే ఉద్దేశంతో నిందితుడు అద్దెకు కారును తీసుకుని తిరిగినట్లు విచారణలో తేలింది. ఈ కేసును అత్తాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. నాగేశ్వరరావు, ఏసీపీ టి. శ్రీనివాస్ పర్యవేక్షణలో పోలీసులు ఛేదించగా, రాజేంద్రనగర్ జోన్ డీసీపీ శ్రీనివాస్ ఐపీఎస్ మార్గదర్శకత్వం అందించారు. అరెస్టు చేసిన నిందితుడిని జూన్ 9న న్యాయస్థానం ముందు హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు.






# దేవాలయాల్లో చేనేత శాలువాలే అందించాలి

### మంత్రి కొండా సురేఖకు గజం అంజయ్య వినతిపత్రం

### సానుకూలంగా స్పందించిన మంత్రి కొండా సురేఖ

### ఆలయాల్లో చేనేత వస్త్రాల వినియోగం పరిశీలిస్తామని హామీ

హైదరాబాద్,జూన్9((హైదరాబాద్ మిర్రర్)):

రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో భక్తులకు ఆశీర్వచనంగా చేనేత రంగం ద్వారా తయారు చేసిన శాలువాలను మాత్రమే అందించాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ చేనేత కళాకారుడు గజం అంజయ్య దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి కొండా సురేఖను కోరారు. ఈ మేరకు మంత్రి కొండా సురేఖను జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా చేనేతకారులు స్వచ్ఛమైన నూలుతో తయారైన శాలువాతో మంత్రిని సత్కరించారు. యాదాద్రి, భద్రాచలం, బాసర, వేములవాడ తదితర ప్రధాన దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, సేవల్లో పాల్గొనే భక్తులకు అందించే శాలువాలు ప్రస్తుతం పెద్దమొత్తంలో మరమగ్గాలు, మిల్లుల్లో కృత్రిమ నూలుతో తయారవుతున్నాయని ఆయన మంత్రి సురేఖకి వివరించారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా దేవాలయాల్లో ఎ÷–లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నిషేధిస్తున్న పరిస్థితుల్లో సింథటిక్ నూలుతో తయారైన శాలువాల వినియోగాన్ని కొనసాగించడం సముచితం కాదని తన అభిప్రాయాన్ని మంత్రి సురేఖ కి విన్నవించారు. ఈ కార్యక్రమంలో చేనేత



రంగానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. విత్రమైన దేవాలయాల్లో భక్తులకు అందించే శాలువాలు స్వచ్ఛమైన పత్తి లేదా పట్టు చేనేత వస్త్రాలతో తయారైతే వాటికి మరింత ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువ చేకూరుతుందని అంజయ్య మంత్రి సురేఖ గారికి తెలిపారు. అదే సమయంలో ఈ నిర్ణయం రాష్ట్రంలోని వేలాది మంది చేనేత కార్మికులకు స్థిరమైన ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు తెలంగాణ చేనేత సంప్రదాయాల పరి రక్షణకు దోహదపడుతుందని వివరించారు.

# హెచ్1 బి వీసాపై ట్రంప్‌కు షాక్

### లక్ష డాలర్ల ఫీజుపై కోర్టు కొట్టివేత

వాషింగ్టన్,జూన్9((హైదరాబాద్ మిర్రర్)):

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు షాక్ తగిలింది. హెచ్1బీ వీసాల కోసం ట్రంప్ ప్రభుత్వం ప్రతిపాదించిన లక్ష డాలర్ల సుమారు రూ. 85 లక్షలకు పైగా భారీ ఫీజును అమెరికా ఫెడరల్ న్యాయస్థానం కొట్టేసింది. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం పూర్తిగా చట్ట విరుద్ధమని బోస్టన్‌లోని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి లియో సొరొకిన్ సోమవారం తీర్పు వెలువరించారు. విదేశాల్లో ఉంటూ అమెరికా తాత్కాలిక వలస వీసా హెచ్1బీకి ఎంపికైన వారు ఈ భారీ మొత్తాన్ని చెల్లించాలని గత సెప్టెంబరులో ట్రంప్ ప్రభుత్వం నిబంధన తీసుకురాగా.. దీనిని సవాలు చేస్తూ అమెరికాలోని 20 రాష్ట్రాల అటార్నీ జనరల్స్ బోస్టన్ కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ జరిపిన జడ్జి, అమెరికా కాంగ్రెస్ ఆమోదం లేకుండా అధ్యక్షుడు నేరుగా ఇలాంటి పన్నులపై నిర్ణయం తీసుకోలేరని స్పష్టం చేశారు. ఈ భారీ వసూలు పెనాల్టీ కాదని, చట్ట విరుద్ధమైన పన్ను అని ప్రకటిస్తూ ఆ నిబంధన చెల్లదని కొట్టిపారేశారు. కోర్టు తీసుకున్న ఈ నిర్ణయంతో ఐటీ సహా పలు రంగాలకు చెందిన వేలాది మంది విద

హైదరాబాద్ మిర్రర్
ప్రతి ఉదయం.. జన హృదయం



# 'ప్రగతి' లేదు..
# వానొస్తే వణుకే!

**- అధికారుల సమన్వయ లోపం.. ప్రగతి నగర్ 'ముంపు' తలరాత మారదా?**

**- తాత్కాలిక ప్యాచ్ వర్కులు వద్దు.. 'హైడ్రా' యాక్షన్ ప్లాన్ కావాలి**

**నిజాంపేట్, జూన్ 9 (హైదరాబాద్ మిర్రర్):**

అది కుత్బుల్లాపూర్ జోన్ నిజాంపేట్ సర్కిల్ పరిధిలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన, ఐటీ కారిడార్‌కు అనుసంధానంగా ఉన్న కీలక ప్రాంతం.. వేల కుటుంబాలు నివసించే నివాస కేంద్రం.. కానీ, ఆకాశానికి చిల్లు పడి నాలుగు చుక్కలు నేల రాలాయంటే చాలు, ఇక్కడి ప్రజల గుండెల్లో రైళ్లు పరిగెడతాయి! వర్షాకాలం వచ్చిందంటే ప్రగతి నగర్ డివిజన్ నివాసితులకు అడుగడుగునా మృత్యుపాశాలు ఎదురవుతున్నాయి. డ్రైనేజీలు, వరద నీటి మళ్లింపు వ్యవస్థల వైఫల్యంలో వివిధ సివిక్ శాఖల మధ్య ఉన్న సమన్వయ లోపం నేడు వేలాది మంది ప్రజల పాలిట శాపంగా మారింది.





**అధికారులు పర్యటనలకే పరిమితమా?**

ఇటీవల కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ ప్రగతి నగర్ కమాన్ ప్రాంతాన్ని సందర్శించారు. ఆ సమయంలో సమస్య తీవ్రతను స్వయంగా చూసిన కమిషనర్ తక్షణమే దీనికి పరిష్కారం చూపుతారని స్థానిక ప్రజలు ఆశించారు. కానీ, గ్రౌండ్ రియాలిటీ మాత్రం మునుపటిలాగే ఘోరంగా తయారైంది. అధికారులు వస్తున్నారు.. చూసి వెళ్తున్నారు తప్ప, సమస్యకు అసలు కారణమైన లోపాలను క్షేత్రస్థాయిలో సరిదిద్దే సాహసం చేయడం లేదని స్థానికులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.

**మియాపూర్--గండిమైసమ్మ 6-లేన్ రహదారి:**

**వరద నీరు తరలింపుల లోపమా?**

ప్రగతి నగర్ ముంపునకు ప్రధాన కారణం మియాపూర్--గండిమైసమ్మ 6-లేన్ రహదారి ప్రాజెక్టు నిర్మాణంలో నిర్మించిన స్టామ్ వాటర్ డ్రెయిన్ వ్యవస్థలో కనీస శాస్త్రీయత లోపించిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్ల నిర్మాణ సంస్థల నిర్వహణ లోపాలు, హెచ్ఎండిఏ, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగాల పర్యవేక్షణ లోపం కారణంగా వరద నీరంతా కాలనీలను ముంచెత్తుతోంది. ఒక శాఖ తప్పును మరొక శాఖపైకి నెడుతూ కాలయాపన చేయడంలోనే అధికారులు కాలం గడిపేస్తున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు.

**సముద్రాలవుతున్న రహదారులు!**

వర్షం ఆగిపోయిన అరగంట తర్వాత కూడా ప్రగతి నగర్ కమాన్ వద్ద మోకాళ్ల లోతున వరద ఉధృతి కొనసాగుతోంది. వరద నీరు వేగంగా వెళ్లడానికి గతంలో ఏర్పాటు చేసిన అండర్ గ్రౌండ్ పైప్‌లైన్ సైతం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న నీటి ప్రవాహంలో ఎక్కడ ఉందో కూడా తెలియకుండా మునిగిపోయింది. వాన వెలిశాకే రహదారిపై ఈ స్థాయి బీభత్సం ఉంటే, ఇక వర్షం కురుస్తున్న సమయంలో చిన్న పిల్లలు, మహిళలు, ద్విచక్ర వాహనదారులు రోడ్లపైకి రావడమంటే ప్రాణాలను పణంగా పెట్టడమేనని కాలనీవాసులు కన్నీరుమున్నీరవుతున్నారు.

**హైడ్రా రంగంలోకి దిగాలి**

?ప్రతి వానకూ ఇళ్లలోకి మురుగునీరు చేరడం, కాలనీలు జలమయం కావడం, ట్రాఫిక్ గంటల తరబడి స్తంభించిపోవడంతో ప్రగతి నగర్ నివాసితుల సహనం నశించింది. వర్షాకాలంలో ఏదో ఒక తాత్కాలిక ప్యాచ్ వర్క్ చేసి చేతులు దులుపుకునే మున్సిపల్ అధికారుల తీరును కాలనీ సంక్షేమ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ప్రస్తుతం నగరంలో నాలాల కబ్జాలు, సివిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లోపాలపై ఉక్కుపాదం మోపుతున్న 'హైడ్రా' వంటి ప్రత్యేక విపత్తు నివారణ సంస్థలు ప్రగతి నగర్ క్రానిక్ ముంపు సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక నేతలు బొట్ల తిరుపతి, శరత్ రెడ్డి, వడ్లకొండ సందీప్ తదితర కాలనీ వాసులు గట్టిగా కోరుతున్నారు. అన్ని శాఖలను ఒకే తాటిపైకి తెచ్చి యుద్ధప్రాతిపదికన ఒక మాస్టర్ ప్లాన్‌తో శాశ్వత పరిష్కారం చూపకపోతే, భవిష్యత్తులో ప్రగతి నగర్ వాసులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చేపట్టడం తప్పదని ప్రగతి నగర్ వాసులు తెలిపారు.

# నైరుతి ఆగమనంతో పలకరించిన తొలకరి

## హైదరాబాద్ నగరంలో ఉరుములతో భారీ వర్షం

## ఎప్పటిలాగే లోతట్టు ప్రాంతాలు జలమయం

## అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక

**హైదరాబాద్,జూన్9((హైదరాబాద్ మిర్రర్)):**

తొలకరి పలకరించింది. నైరుతి ప్రవేశంతో హైదరాబాద్ నగరంలో భారీ వర్షం కురిసింది. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నగరంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. నగరంలో పలు చోట్ల ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురు గాలుల తీవ్రతకు రామ్‌నగర్‌లోని వీఎస్టీ రోడ్డులో భారీ వృక్షం నేలకొరిగింది. అలాగే, హైదర్‌గూడలోనూ ఓ భారీ వృక్షం నేలకొరగడంతో ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. పలుచోట్ల రహదారులపై వర్షం నీరు చేరింది. ముషీరాబాద్‌లో ఈదురు గాలులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది. భాగ్యనగరంలో భారీ వర్షం కురుస్తోండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. సిటీలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతోండటంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రోడ్లపై భారీగా వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా లోతట్టు కాలనీలు, ప్రధాన రహదారులు, కూడళ్లలో నీరు చేరడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పంజాగుట్ట, ఖైరతాబాద్, బంజారాహిల్స్, యూసఫ్‌గూడ, టోలీచౌకి, ఫిలింనగర్, అమీర్‌పేట్, ఎస్సార్‌నగర్, ఎర్రగడ్డ, సనత్‌నగర్ తదితర ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. పలు ప్రాంతాల్లో వాహనాలు నెమ్మదిగా సాగుతుండగా, కొన్ని చోట్ల ట్రాఫిక్ జాం అయింది. కార్యాలయాలు, విద్యాసంస్థల నుంచి ఇళ్లకు వెళ్లే ప్రజలు వర్షం కారణంగా ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ సిబ్బంది అప్రమత్తమయ్యారు. నీరు నిలిచిన ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపడుతూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని, వర్షపు నీరు నిలిచిన ప్రాంతాల్లో జాగ్రత్తగా ప్రయాణించాలని అధికారులు సూచిస్తున్నారు. వాతావరణ శాఖ అధికారులు మరికొన్ని గంటల పాటు నగరంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ స్తంభాలు, చెట్లు, నీటితో నిండిన ప్రాంతాల వద్ద జాగ్రత్తలు పాటించాలని సూచించారు. భారీ వర్షాల ప్రభావంతో నగరంలోని పలు లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



# గచ్చిబౌలి చోరీ కేసులో పురోగతి

## నేపాలీ దంపతులు అరెస్ట్

## భారీగా బంగారు ఆభరణాలు స్వాధీనం

**హైదరాబాద్,జూన్ 9((హైదరాబాద్ మిర్రర్)):**

గచ్చిబౌలి చోరీ కేసులో నేపాలీ దంపతులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తర్‌ప్రదేశ్-నేపాల్ సరిహద్దు వద్ద ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి భారీగా బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. గచ్చిబౌలిలోని హిల్ రిడ్జ్ విల్లాలో నివాసం ఉంటున్న పారిశ్రామికవేత్త ప్రకాశ్ ఇంట్లో నెల రోజుల క్రితమే నేపాలీ దంపతులు కమలా షాహీ, విమల్ షాహీ పనికి చేరారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో కోట్లు విలువ చేసే బంగారు ఆభరణాలతో దంపతులు పరారయ్యారు. కొద్దిరోజుల క్రితం ముంబై వెళ్లిన పారిశ్రామికవేత్త కుటుంబం ఆదివారం తిరిగి వచ్చింది.ఇంట్లో నేపాలీ దంపతులు కనిపించకపోవడంతో వెళ్లిపోయారని మొదట భావించారు. అయితే, లాకర్‌లో ఉన్న బంగారం మొత్తం చోరీకి గురైనట్లు గుర్తించిన యజమాని.. గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితులను పట్టుకునేందుకు ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఉత్తరాఖండ్, యూపీ, నేపాల్ సరిహద్దుల్లో నిందితుల కోసం విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. చివరకు ఉత్తర్‌ప్రదేశ్ పోలీసుల సహకారంతో యూపీ-నేపాల్ సరిహద్దు వద్ద ఇద్దరు నిందితులను పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి ఆరు కోట్లు విలువ చేసే బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

# దుబాయ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

## తెలంగాణకు చెందిన

## ముగ్గురు కార్మికుల దుర్మరణం

**హైదరాబాద్,జూన్ 9((హైదరాబాద్ మిర్రర్)):**

దుబాయ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మినీ బస్సు, ట్రక్కు ఢీ కొన్న ఘటనలో తెలంగాణకు చెందిన ముగ్గురు కార్మికులతో పాటు మరో నలుగురు దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళ్తే..దుబాయ్‌లోని అత్యంత రద్దీగా ఉండే ఎమిరేట్స్ రోడ్డుపై సోమవారం వేగంగా వస్తున్న మినీబస్సు ట్రక్కును ఢీకొనడంతో ఏడుగురు మృతి చెందగా ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను పోలీసులు హాస్పిటల్‌కు తరలించారు. మృతులను జగిత్యాల జిల్లాలోని మెట్‌పల్లి మండలానికి చెందిన అబ్దుల్ రఫీక్, కొడిమ్యాల మండలానికి చెందిన సయ్యద్ సలీం, మల్యాల మండలానికి చెందిన గజుల తిరుపతిగా గుర్తించారు. గాయపడిన వారిలో హైదరాబాద్ నగరానికి చెందిన మహమ్మద్ సయీద్ కూడా ఉన్నాడు. వీరందరూ షార్జా కేంద్రంగా పని చేస్తున్న అల్యూమినియం గ్లాస్, డోర్ ఫ్రేమ్ పరిశ్రమలో పనిచేస్తున్నారు. బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా వ్యవహరించడం వల్లే ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న భారత కాన్సులేట్ అధికారులు బాధితులను పరామర్శించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

## మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు

**భువనగిరి,జూన్ 9((హైదరాబాద్ మిర్రర్)):**

తెలంగాణలో ధాన్యం కొనుగోలు వ్యవహారంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. భువనగిరి మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. ధాన్యం దిగుబడుల అంచనాలను రూపొందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, కేంద్రానికి సరైన ఇండెంట్ పంపలేకపోయిందని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేంద్రం నిర్వహించదని, రాష్ట్రాలు కొనుగోలు చేసిన ధాన్యానికి కేంద్రమే రీయింబర్స్‌మెంట్ ఇస్తుందని స్పష్టంచేశారు. దేశవ్యాప్త ధాన్యం సేకరణలో దాదాపు 50 శాతం తెలంగాణ నుంచే జరిగినప్పటికీ కేంద్రంపై తప్పుడు ప్రచారం చేస్తూ రైతులను తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. రైతుల సమస్యలను పక్కనబెట్టి, వాస్తవాలను దాచిపెడుతూ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. ఇదే క్రమంలో పాలమూరు?రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, మూసి ప్రక్షాళన ప్రాజెక్టులు సీఎం రేవంత్ రెడ్డికి 'ఏటీఎం'లుగా మారాయని రాంచందర్ రావు సంచలన ఆరోపణలు చేశారు. తాము మూసి ప్రక్షాళనకు వ్యతిరేకం కాదని, కేవలం 'గాంధీ సరోవర్' ప్రాజెక్టుకే తమ అభ్యంతరమని స్పష్టంచేశారు.కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేసే వరకు బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని, అలాగే కాళేశ్వరం అవినీతి అంశంలో కేసీఆర్‌ను కాపాడేందుకే ప్రభుత్వం కాలయాపన చేస్తోందని రాంచందర్ రావు ఆరోపించారు.

# బాసరలో విషాద ఘటన

## గోదావరిలోకి దిగి ముగ్గురు గల్లంతు

## హైదరాబాద్‌కు చెందిన అన్నదమ్ములుగా గుర్తింపు

**నిర్మల్,జూన్ 9((హైదరాబాద్ మిర్రర్)):**

బాసరలో మంగళవారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయానికి వెళ్లిన ముగ్గురు భక్తులు ప్రమాదవశాత్తూ గోదావరి నదిలో గల్లంతయ్యారు. హైదరాబాద్‌లోని కాచిగూడ చప్పల్ బజార్‌కు చెందిన ఓ కుటుంబం.. అమ్మవారిని దర్శించుకునేందుకు ఆలయానికి వెళ్లారు. అయితే, దర్శనానికి ముందు పుణ్యస్నానాలు ఆచరించేందుకు కుటుంబ సభ్యులు గోదావరి నదిలోకి దిగారు. లోతును సరిగ్గా అంచనా వేయలేకపోవడంతో బాధిత కుటుంబానికి చెందిన ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. కాగా, గల్లంతైన చంద్రశేఖర్ (38), రామచందర్ (36), మల్లేశ్ కుమార్ (31) అన్నదమ్ములుగా తెలుస్తోంది. ఈ ప్రమాదాన్ని గమనించిన గజ ఈతగాళ్లు.. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అన్నదమ్ములు ముగ్గురు నీటిలో మునిగిపోవడంతో బాధిత కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. వారిని సురక్షితంగా కాపాడాలని అమ్మవారిని వేడుకున్నారు. మరోవైపు సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి బయలుదేరారు.

# గంజాయి పార్టీ పై పోలీసుల దాడి

## పాతబస్తీకి చెందిన ఆయుర్వేద డాక్టర్ అరెస్ట్

**హైదరాబాద్,జూన్ 9((హైదరాబాద్ మిర్రర్)):**

నగరంలోని పాతబస్తీ చంద్రాయణగుట్ట బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి పార్టీపై పోలీసులు దాడులు చేశారు. క్రిస్టల్ టౌన్‌షిప్‌లోని ఓ ఇంటిలో గంజాయి పార్టీ జరుగుతున్నట్లు పక్కా సమాచారం అందుకున్న పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి. గంజాయి సేవిస్తున్నట్లు గుర్తించి... ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి సుమారు 220 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఊటీ, కొడైకెనాల్ ప్రాంతాల నుంచి గంజాయిని తీసుకొచ్చినట్లు విచారణలో వెల్లడైంది.

# రామ్‌చరణ్ నటన మైండ్ బ్లోయింగ్


## జగపతి బాబు పాత్ర అద్భుతంగా ఉంది- పెద్దిపై బన్నీ ప్రశంసలు






వివాదాల నడుమ బాక్సాఫీస్ దగ్గర దూసుకుపోతున్న 'పెద్ది'పై ప్రశంసలు కూడా పెద్ద ఎత్తున విన్పిస్తున్నాయి. ఇలాంటి టైమ్ లో అల్లు అర్జున్ చేసిన పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో రచ్చ చేస్తోంది. సినిమా విడుదలై ప్రేక్షకుల నుంచి స్పందన వస్తున్న వేళ, స్వయంగా సినిమా చూసిన బన్నీ తన అభిప్రాయాన్ని పంచుకోవడం ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది. 'పెద్ది' చూసిన తర్వాత రామ్ చరణ్ నటన గురించి అల్లు అర్జున్ చేసిన వ్యాఖ్యలు మెగా అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. బన్నీ తన పోస్ట్ లో చరణ్ పర్ఫార్మెన్స్ మైండ్ బ్లోయింగ్ గా ఉందని చెప్పారు, అలాగే చెర్రీ పెద్ది పాత్రలో ఇంటెన్స్ గా, సహజంగా, అద్భుతమైన ఫిజికల్ ట్రాన్స్ఫర్మేషన్ తో ఆకట్టుకున్నాడని, డ్యాన్స్ లో కనిపించిన గ్రేస్ అన్నీ కలిసి ఒక పూర్తి స్థాయి నటుడిగా చరణ్ ను మరోసారి నిరూపించాయని పేర్కొన్నారు. ప్రతి అంశంలోనూ చరణ్ అద్భుతంగా రాణించాడని, ప్రస్తుతం అతడికి వస్తున్న ప్రశంసల్లో ప్రతి ఒక్కటి అతడు సంపాదించుకున్నవేనని చెప్పారు. తన సోదరుడి విజయాన్ని చూసి గర్వంగా ఉందని కూడా అల్లు అర్జున్ పేర్కొన్నారు. సినిమాలో కీలక పాత్ర పోషించిన జగపతి బాబు గురించి కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన నటన బలంగా నిలిచిందని చెప్పారు. అలాగే జాన్వీ కపూర్ తో పాటు మిగతా నటీనటులందరికీ అభినందనలు తెలియజేశారు. తెరపై కనిపించే నటీనటులే కాదు, సినిమా కోసం కష్టపడిన టెక్నీషియన్స్, నిర్మాతలు కూడా ప్రశంసలకు అర్హులని చెప్పారు. అయితే అల్లు అర్జున్ పోస్ట్ లో మరో ముఖ్యమైన అంశం దర్శకుడు బుచ్చిబాబు సానాపై చేసిన ప్రశంసలు. ప్రతి పాత్రను ఎలివేట్ చేస్తూనే రామ్ చరణ్ పాత్రను మరింత ఎత్తుకు తీసుకెళ్లినందుకు దర్శకుడికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఒక హీరోని మాత్రమే కాకుండా మొత్తం కథలోని పాత్రలన్నింటినీ బలంగా నిలబెట్టడం దర్శకుడి విజయమని ఆయన సందేశం ద్వారా స్పష్టమైంది. సాధారణంగా అభిమానుల మధ్య పోలికలు, ఫ్యాన్ వార్స్ ఎక్కువగా కన్పిస్తాయి. కానీ ఒక స్టార్ హీరో మరో స్టార్ హీరో పనితీరును ఇంత ఓపెన్ గా ప్రశంసించడం అరుదుగా జరుగుతుంది. అందుకే అల్లు అర్జున్ పోస్ట్ ఇప్పుడు వైరల్ గా మారింది.




# వివాదాస్పద సన్నివేశాలు తొలగించాం

## పెద్ది డైరెక్టర్ బుచ్చిబాబు వెల్లడి

'పెద్ది'లో వివాదాస్పదమైన సన్నివేశాలను తొలగించినట్లు దర్శకుడు బుచ్చిబాబు వెల్లడించారు. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకుపోతున్నప్పటికీ ఇందులోని కొన్ని సన్నివేశాలపై సోషల్ మీడియాలో విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇటీవల క్షమాపణలు చెప్పిన బుచ్చిబాబు ఆయా సన్నివేశాలను తొలగిస్తామని చెప్పారు. వాటిని తొలగించినట్లు తాజాగా తెలిపారు. ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దీనిపై వివరణ ఇచ్చారు. 'చాలా మంది ఇలాంటి మంచి కథలో జాన్వీ కపూర్ ట్రాక్‌ను తప్పుగా అర్థం చేసుకున్నారు. సినిమాకు ఆ పాత్ర అనవసరమని కామెంట్ చేశారు. నా గత సినిమాతో (ఉప్పెన) పోలిస్తే 'పెద్ది' కథను నేను పూర్తి భిన్నంగా రాసుకున్నా. కొండల ప్రాంతంలో మారుమూల గ్రామం నుంచి వచ్చిన వ్యక్తి పెద్ది. మొదట అతడిలో మొరటుతనాన్ని చూపించి.. సినిమా చివరిలో దాన్ని సరిదిద్దాలని భావించాను. అతడు పెరిగిన వాతావరణం వల్ల అలా ఉన్నాడని.. అతడు మారడానికి అమ్మాయి ప్రేమ కూడా ఓ కారణం కావాలని ఆమె పాత్రను రాశాను. అయితే, స్క్రీన్‌ప్లేలో కొన్ని సన్నివేశాలు అపార్థానికి దారితీశాయి. దీంతో అందరూ ఆ పాత్రను తప్పుగా అర్థం చేసుకున్నారు. విడుదల అనంతరం వచ్చిన విమర్శలను మేం పరిగణనలోకి తీసుకున్నాం. ఆ సన్నివేశాలను గుర్తించి సినిమా నుంచి తొలగించాం అని బుచ్చిబాబు వివరించారు. స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమాలో పెద్దిగా రామ్ చరణ్ తన నటనతో మెప్పించారు. ఆయనకు జోడీగా జాన్వీకపూర్ అచ్చియమ్మ పాత్రలో కనిపించారు. ఆమె పాత్రను గ్లామర్‌కే పరిమితం చేశారని పరిచయ సన్నివేశాల్లోనూ ఆమెను చూపిన విధానంపై విమర్శలు వచ్చాయి. ఈ వివాదం పక్కన పెడితే జూన్ 4న విడుదలైన ఈ చిత్రం ఇప్పటి వరకూ రూ.315 కోట్లు రాబట్టింది. అయితే, ఈ సినిమాలో జాన్వీ కపూర్ సీన్స్ తో పాటు సెకండాఫ్ లో కొన్ని పాత్రల ఎండింగ్ సరిగా లేదని కొద్దీ రోజులుగా విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రేక్షకుల ఫీడ్‌బ్యాక్ ఆధారంగా చిత్ర బృందం ఈ సినిమాలో కొన్ని కీలక మార్పులు చేయబోతున్నారు. తాజా సమాచారం ప్రకారం.. 'పెద్ది' సినిమా లెంత్, అలాగే కొన్ని సీన్స్ విషయంలో వస్తున్న మిశ్రమ స్పందనను దృష్టిలో ఉంచుకుని మేకర్స్ కొన్ని సీన్లను డిలీట్ చేసి, మరికొన్ని కొత్త సీన్లను జత చేయాలని నిర్ణయించారు. ముఖ్యంగా సెకండాఫ్ లో కన్నడ సూపర్ స్టార్ శివరాజ్‌కుమార్ పోషించిన 'గౌరినాయుడు' ఎ÷–లాష్‌బ్యాక్ సీన్స్‌ను కొన్నింటిని తొలగించనున్నారట. ఈ సీన్స్ సినిమా ఎ÷–లోను కాస్త నెమ్మదించేలా ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తమవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అభిమానులకు సర్ప్రైజ్ ఇస్తూ రామ్ చరణ్, జగపతి బాబుల మధ్య ఉండే మరికొన్ని కీలకమైన సీన్లను యాడ్ చేయబోతున్నారట. ఈ మార్పులన్నింటినీ పూర్తి చేసిన తర్వాత చిత్ర యూనిట్ ఈ కొత్త వర్షన్‌ను మళ్లీ సెన్సార్ చేసి థియేటర్లలో పాత వర్షన్ ను తీసేసి, ఈ కొత్త వెర్షన్‌ను అప్‌లోడ్ చేయనున్నారు. ఈ సరికొత్త మార్పులతో ఫుట్ ఫాల్స్ పెరుగుతాయని టీమ్ భావిస్తోంది.

# కింగ్ నారార్జున వందో మూవీ

## సైలెంట్‌గా షూటింగ్ పూర్తి చేస్తున్న చిత్ర బృందం



టాలీవుడ్ కింగ్ నాగార్జున నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన 100వ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి. 'కింగ్ 100', 'లాటరీ కింగ్' అనే వర్కింగ్ టైటిల్స్‌తో ప్రచారంలో ఉన్న ఈ మైల్‌స్టోన్ చిత్రానికి రా.కార్తీక్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ సైలెంట్‌గా దూసుకుపోతోంది. అంతేకాదు.. షూటింగ్ దాదాపుగా చివరి దశకు చేరుకున్నట్టుగా టాక్. త్వరలోనే చిత్రీకరణ మొత్తాన్ని పూర్తి చేసి, పోస్ట్ ప్రొడక్షన్ పనుల పై ఫోకస్ చేసేందుకు చిత్ర యూనిట్ ఎ÷–లాన్ చేస్తోందట. మరోవైపు మ్యూజిక్ వర్క్ కూడా శరవేగంగా జరుగుతోందట. వచ్చే నెలలోనే ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేసే ఆలోచనలో కూడా ఉన్నారట. అంతేకాదు.. అన్నీ అనుకున్నట్టుగా జరిగితే ఈ ల్యాండ్‌మార్క్ మూవీని 2026 దసరా పండుగ కానుకగా థియేటర్లలోకి తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారట. కానీ, ఇప్పటి వరకు అఫీషియల్ అనౌన్స్మెంట్ మాత్రం రాలేదు. అసలు ఈ సినిమా టైటిల్ ఏంటి? నాగార్జున లుక్ ఎలా ఉంటుంది? అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు అభిమానులు. కానీ, కింగ్ ఈసారి అదిరిపోయే సర్ప్రైజ్ ఇచ్చే ఆలోచనలో ఉన్నట్టుగా తెలుస్తోంది. ఈ చిత్రంలో నాగార్జునకు జోడీగా సీనియర్ స్టార్ హీరోయిన్ టబు కీలక పాత్ర పోషిస్తుండగా.. యాక్షన్, డ్రామా, ఎమోషన్స్ కలిపి తెరకెక్కిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ మరియు టైటిల్ టీజర్‌ను మేకర్స్ అఫీషియల్‌గా అనౌన్స్ చేసే ఛాన్స్ ఉంది. మరి కింగ్ 100తో నాగార్జున ఎలా ఎ÷–లాన్ చేస్తున్నాడో చూడాలి.

# దేశ విభజన ఆధారంగా .. బట్వారా 1947



బాలీవుడ్ యాక్షన్ స్టార్ సన్నీ డియోల్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ హిస్టారికల్ డ్రామా చిత్రం నుంచి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఇప్పటివరకు 'లాహోర్ 1947' అనే వర్కింగ్ టైటిల్‌తో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా పేరును అధికారికంగా 'బట్వారా 1947' గా మారుస్తూ చిత్రబృందం సరికొత్త మోషన్ పోస్టర్‌ను విడుదల చేసింది. దేశ విభజన నాటి భయానక పరిస్థితులు, ద్వేషం మధ్య ఒక వ్యక్తి చూపించిన అసాధారణ ధైర్యం నేపథ్యంలో సాగే ఈ భావోద్వేగభరితమైన చిత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా 2026, ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. గతంలో 'ఘాయల్', 'దామిని', 'ఘాతక్' వంటి ఇండస్ట్రీ హిట్లను అందించిన స్టార్ డైరెక్టర్ రాజ్‌కుమార్ సంతోషి, సన్నీ డియోల్ కాంబినేషన్‌లో చాలా ఏళ్ల తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన 'ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్' బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండటం విశేషం. ఈ చిత్రంలో సన్నీ డియోల్ సరసన సీనియర్ స్టార్ హీరోయిన్ ప్రీతి జింతా నటిస్తుండగా, శబానా అజ్మీ, అలీ ఫజల్, కరణ్ డియోల్, కనికా కపూర్, సర్గమ్ సింగ్, ఖుషీ హజారే కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ గ్రహీత ఎ.ఆర్. రెహమాన్ ఈ

# విడుదలకు రెడీ అవుతున్న అఖిల్ లెనిన్




అక్కినేని యువ హీరో అఖిల్ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ అండ్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్ 'లెనిన్'. 'వినరో భాగ్యము విష్ణుకథ' ఫేమ్ మురళి కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు మనం ఎంటర్‌ప్రైజెస్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ ఊరమాస్ గ్రామీణ ప్రేమకథా చిత్రం జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రాబోతోంది. టీజర్, సాంగ్స్ రిలీజ్ అయ్యాక ఈ సినిమాపై ట్రేడ్ వర్గాల్లో అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా ప్రీ-రిలీజ్ థియేట్రికల్ బిజినెస్ సర్కిల్స్‌లో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ బిజినెస్ క్లోజ్ అయినట్లు టాక్. రాయలసీమ మినహాయించి మిగిలిన ఆంధ్ర రీజియన్ థియేట్రికల్ హక్కులు దాదాపు రూ. 9 కోట్ల రేషియోలో క్లోజ్ అయింది. అఖిల్ గత చిత్రం ఏజెంట్ బిగ్గెస్ట్ డిజాస్టరా అయినా కూడా 'లెనిన్' స్జబెక్ట్ మరియు ప్రోమోస్ లోని మాస్ అప్పీల్ చూసి బయ్యర్లు ఈ స్థాయి మొత్తాన్ని పెట్టడానికి ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది.ఈ చిత్రంలో అఖిల్ సరికొత్త రఫ్ అండ్ రస్టిక్ లుక్‌లో కనిపిస్తుండగా, ఆయనకు జోడీగా క్రేజీ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే నటిస్తోంది. థమన్ అందిస్తున్న మ్యూజిక్ సినిమాకు పెద్ద ప్లస్ కానుంది. ఈ సినిమాతో అఖిల్ బాక్సాఫీస్ వద్ద సాలిడ్ కంబ్యాక్ ఇవ్వడం ఖాయమని అక్కినేని అభిమానులు నమ్మకంగా ఉన్నారు. ఆంధ్ర ఏరియాలోనే 9 కోట్ల రేషియోలో బిజినెస్ కదా రాయలసీమ మంచి రేట్ వచ్చే అవకాశం ఉంది. ఇక నైజాంలో అన్నపూర్ణ సొంత డిస్టిబ్యూషన్ పైనే రిలీజ్ చేసే అవకాశం ఉంది.



# పెంపుడు కుక్కను మట్టుపెట్టిన దుర్మార్గుడు

## కన్నీరు పెట్టుకున్న నటి మంజరి ఫడ్నిస్

తన అపార్ట్‌మెంట్‌లో ఉండే ఓ కుక్కను విచక్షణారహితంగా కొట్టి చంపేశారంటూ నటి మంజరి ఫడ్నిస్ ఆవేదన వ్యక్తంచేశారు. 2019లో తమ సొసైటీలో గుర్తుతెలియని వ్యక్తులు ఓ కుక్కని వదిలివెళ్లారని అప్పటినుంచి దాన్ని 'మైకీ' అని పేరుతో తామే పెంచుకుంటున్నట్లు తెలిపారు. కొన్ని రోజుల నుంచి అది కనిపించకపోవడంతో పోస్టర్లు కూడా వేసి వెతికామని.. ఈ క్రమంలో సొసైటీకి చెందిన ఓ వ్యక్తి అత్యంత కిరాతకంగా దాన్ని కొట్టి చంపేశారని ఆరోపించారు. భవిష్యత్తులో ఇలా ఎవరూ జంతుహింసకు పాల్పడకుండా కఠినమైన చట్టాలు తీసుకురావాలని మంజరి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఆమె విలపిస్తూ మాట్లాడుతున్న ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. భూమి పెడ్నేకర్‌తో పాటు మరికొందరు దీనిపై స్పందించారు. 2004లో ఓ హిందీ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన మంజరి అల్లరి నరేశ్‌తో కలిసి 'సిద్ధూ ఫ్రమ్ శ్రీకాకుళం', 'శుభప్రదం' చిత్రాల్లో నటించారు. అలాగే ఎన్టీఆర్ హీరోగా వచ్చిన 'శక్తి'లో గౌరిగా కనిపించారు.

Printed, published and edited by Makam Gangadhar H. No. 11-5-565, Bhagyalaxmi Towers, Venkateswara Colony, saroornagar, Ranga Reddy Dist. 500 035. T. GOwened by Makam Gangadhar and Printed at Ratna Graphics, H. No. 2-3-703/7, Tirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500013 T. G.H. No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Rangareddy Dist. 500 035. T. G. Editor & Managing Director : Makam Gangadhar +919393446188, PRGI No. TGTEL/2026/A1889